
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

శనివారం 8 ఫిబ్రవరి 2025 | 5



కల్యాణం సందర్భంగా స్వామిని శుక్రవారం ఉదయం నుంచి పలు రకాల వాహనాలపై ఊరేగించారు..

ప్రణవ స్వరూపా..లక్ష్మీనరసింహా!



కల్యాణ కాంతులు : విద్యుత్ వెలుగులు మధ్య అంతర్వేది లక్ష్మీ నరసింహుడి ఆలయ ప్రాంగణం



ప్రత్యేక అలంకరణలో నరసింహస్వామి



కల్యాణ క్రతువు

ఆహా ఏమి వైభోగం.. కన్నులారా చూడాల్సిందే.. తరలించాల్సిందే.. శ్రీకర..శుభకర ప్రణవ స్వరూపా లక్ష్మీనరసింహ అంటూ మనసారా కొలవాల్సిందే.. ఇలపై లక్ష్మీనరసింహస్వామి ఉభయ దేవేరులైన భూదేవి, శ్రీదేవిని కల్యాణమాడారు.. శ్రీ వైఖానస ఆగమానుసారం వైష్ణవ సంప్రదాయం ప్రకారం అర్చక బృందం శుక్రవారం దశమి రాత్రి 12:55 గంటలకు మృగశిర నక్షత్రయుక్త వృశ్చికలగ్న మందు స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.. వైష్ణవ సంప్రదాయబద్ధంగా కల్యాణ క్రతువు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సాగిన ఈ కల్యాణ తంతును భక్తులు తన్మయత్వంతో చూసి తరించారు. ఈ కల్యాణం తిలకించేందుకు ఎక్కడెక్కడి నుంచో భక్తజనం తరలివచ్చారు. ఉదయం గ్రామోత్సవం వైభవంగా సాగింది. భక్తజన సందోహంతో అంతర్వేది నిండిపోయింది.. సుమారు నాలుగు గంటల పాటు సాగిన కల్యాణాన్ని భక్తులు ఆద్యంతం వీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మధ్యాహ్నం 2.05 గంటలకు స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

6



అనంత.. దారుణాలైనా రాజాలు!



- హత్యలు చేసినా.. నేతల దర్జా
- కూటమిలోనూ చర్యలు నిల్
- డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు
- మధ్యంతర బెయిల్‌పై బయటకు
- విలేకరి హత్య కేసులో రాజా
- ముందస్తు బెయిల్ కొట్టేసిన హైకోర్టు
- అయినా అరెస్ట్ చేయని పోలీసులు
- నవంబరులో కేసు సీఐడీకి అప్పగింత
- అరెస్ట్ చేసే అవకాశం ఉన్నా బేఖాతరు
- శిక్షిస్తామని యువగళంలో లోకేశ్ హామీ
- ఇద్దరు ఏ1లే.. అయినా తేలని కేసులు

వారిద్దరు వైసీపీలో అత్యంత కీలకమైన నేతలు.. జగన్‌కు బాగా సన్నిహితులు.. ఒకరేమో ఎమ్మెల్సీ.. ఇంకొకరేమో మాజీ మంత్రి.. అధికారంలో ఉండగా వీరిద్దరు చెలరేగిపోయారు.. చట్టం చుట్టంగా భావించారు. ఏం జరిగినా వెంట జగన్ ఉన్నారనే ధైర్యంతో ఏకంగా హత్యలకు పథక రచన చేశారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ హత్య కేసుల్లో ఏ1 నిందితులే. వీరిలో ఒకరేమో మధ్యంతర బెయిల్‌పై ఇప్పటికీ దర్జాగా బయటే తిరుగుతున్నారు. మరొకరేమో హత్య కేసులో హైకోర్టు తన ముందస్తు బెయిల్ కొట్టేసినా ఏ మాత్రం భయం లేకుండా బయటే స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వారిద్దరే.. వైసీపీ ఎమ్మెల్సీ అనం తబాబు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

కూటమి వచ్చింది..ఇంకేంటి తప్పుడు పనులు చేసిన వైసీపీ నాయకుల పనైపోతుందనుకున్నారంతా.. అయితే సీఎం చంద్రబాబు మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారు.. కాకినాడ జిల్లాలోనే చూస్తే ఇద్దరు వైసీపీ ముఖ్య నేతలపై హత్య కేసులు ఉన్నాయి. చాలా ఏళ్లుగా ఈ కేసులు నానుతూనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం రాగానే నాయకుల లెక్క తేలుతుందని అంతా ఆశించారు. అయితే 8 నెలలైనా ఇప్పటి వరకూ చర్యలు కానరాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా కదలిక ఆరంభమైంది. ఎందుకంటే మాజీ మంత్రి దాడిశెట్టి రాజా నిందితుడిగా ఉన్న ఆంధ్రజ్యోతి తొండంగి విలేకరి కాతా సత్యనారాయణ హత్యకేసు విచారణలో సీఐడీ స్పీడు పెంచింది. ఇటీవల కేసును రాజమహేంద్రవరం సీఐడీకి అప్పగించడంతో డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విచారణలో వేగం పెంచింది. ఇప్పటికే సత్యనారాయణ కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు నమోదు చేసిన సీఐడీ త్వరలో కేసుకు సంబంధించి మాజీ మంత్రి రాజాను విచారించనుంది. ఈ నేపథ్యంలో పూర్తి ఆధారాలతో కొత్తగా చార్జిషీటు వేయనుంది. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేసిన కాతా సత్యనారాయణ 2019 అక్టోబరు15న హత్యకు గురయ్యారు. విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఎస్.అన్నవరంలోని తన ఇంటికి వెళ్తున్న సమయంలో రాత్రివేళ కొందరు అగంతకులు అప్పటి తుని వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న దాడిశెట్టి రాజా నివాసానికి దగ్గరలో లక్ష్మీదేవి చెరువు గట్టుపై మాటువేసి సత్యనారాయణను హతమార్చారు. ఈ సంఘటన అప్పట్లో సంచలనమైంది. ఈ హత్యకు వైసీపీ నేత దాడిశెట్టి రాజా సూత్రధారి అని మృతుడి కుటుంబీకులు అప్పట్లో ఆరోపించారు. కేసు నమోదైనా అప్పటిలో అరెస్ట్ అవకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చారు. ఈలోపు దాడిశెట్టి రాజాకు మంత్రి పదవి లభించింది. దీంతో కేసు మరింత నీరుగారిపోయింది. 2023లో దాఖలు చేసిన చార్జ్‌షీట్ నుంచి మంత్రిగా ఉన్న దాడిశెట్టి రాజా పేరును పోలీసులు తొల గించారు. అసలు రాజాకు హత్యతో సంబంధం లేదని బుకాయించారు. ఆర్థిక కారణాలతో హత్య జరిగిందంటూ కేసును తప్పుదోవ పట్టించి మమ అనిపించారు. దీనిపై న్యాయవాది అయిన సత్యనారాయణ సోదరుడు గోపాలకృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. రాజా పాత్రకు సంబంధించి ఆధారాలు, పలుసార్లు రాజా అనుచరులు తన సోదరుడిని బెదిరించిన ఘటనలకు సంబంధించిన వివరాలు న్యాయస్థానానికి అందించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో భాగంగా తునికి వచ్చిన నారా లోకేశ్‌ను కలిసి సత్యనారాయణ కుటుంబీకులు తమ ఆవేదన వినిపించారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. దీనిపై లోకేశ్ స్పందించి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనుకున్నట్టుగానే కూటమి ప్రభుత్వం రాగానే పోలీసులు మళ్లీ హత్య కేసును తిరిగి తెరిచారు. మూడు నెలల కిందట తిరిగి దాడిశెట్టి రాజాను పోలీసులు హత్య కేసులో ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో అరెస్ట్ తప్పదన్న భయంతో రాజా ముందస్తు బెయిల్‌కు హైకోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం రాజాకు ముందస్తు బెయిల్ నిరాకరించి పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, వైసీపీ నేత దాడిశెట్టి రాజాను ఏ క్షణమైనా పోలీసులు అరెస్ట్ చేస్తారని అంతా భావించారు. కానీ నెలలు గడుస్తున్నా ఇంత వరకు రాజావైపు అసలు పోలీసులు కన్నెత్తి చూడలేదు. దీంతో రాజా దర్జాగా బయటే తిరుగుతున్నారు. నవంబరులో ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. సీఐడీ తొలుత రెండుసార్లు మాత్రమే కేసు విచారణకు తుని వచ్చింది. తాజాగా రాజమహేంద్రవరం నుంచి సీఐడీ డీఎస్పీ ఆధ్వర్యంలో బృందం విచారణ ముమ్మరం చేసింది. లోతుగా దర్యాప్తు చేపట్టింది. సత్యనారాయణ విలేకరిగా ఉన్న సమయంలో రాసిన కథనాలను సేకరించే పనిలో పడింది. వీటన్నింటి లోతుగా శోధించి పూర్తిస్థాయి పక్కా ఆధారాలతో సిద్ధమవుతోంది. ఆ తర్వాత మాజీ మంత్రి రాజాను సైతం విచారించనుంది. అలాగే పక్కా ఆధారాలు అన్నీ చేతికి వచ్చిన తర్వాత అరెస్టులు, కొత్త చార్జిషీటు దాఖలు చేయనుంది.

ప్రభుత్వం మారినా.. ఏ1లు బయటే

చంపేసి.. డోర్ డెలివరీ చేసినా..

ప్రశాంత జిల్లాగా పేరొందిన కాకినాడ 2022 మేలో అట్టుడికిపోయింది. తన వద్ద పనిచేసే దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి ఆనక మృతదేహాన్ని ఇంటికి డోర్ డెలివరీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన ఎమ్మెల్సీ అనంతబాబు మే 18న రాత్రి కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఇంటికి వచ్చి పని ఉందని తీసుకువెళ్లాడు. ఆ తర్వాత తెల్లవారుజామున మే 19న మృతదేహాన్ని స్వయంగా తన కారులో అనంతబాబు కాకినాడ కుళాయిచెరువు ఎదురుగా ఉన్న డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఇంటికే తీసుకెళ్లినట్టు కేసు నమోదైంది. రోడ్డు ప్రమాదంలో సుబ్రహ్మణ్యం చనిపోయాడని ఆయన తల్లిదండ్రులను నమ్మించే ప్రయత్నం చేశాడు. సుబ్రహ్మణ్యం కుటుంబీకులు తిరగబడడంతో బెదిరింపులకు దిగాడు. ఆగ్రహంతో బాధితులు నిలదీయడంతో కారు వదిలేసి అక్కడి నుంచి అనంతబాబు పారిపోయాడు. ఈకేసులో అనంతబాబును అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. సుదీర్ఘకాలం జైల్లో గడిపిన అనంతబాబు మధ్యంతర బెయిల్‌పై ప్రస్తుతం స్వేచ్ఛగా బయటే తిరుగుతున్నాడు. హత్య కేసు ఆరోపణల కారణంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించిన జగన్ ఆ తర్వాత పక్కన పెట్టుకుని బహిరంగ సభలకు హాజరవడంపై అంతా నోరెళ్లబెట్టారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో భాగంగా 2023 డిసెంబరులో పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించిన దళిత సభలో సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల ఆవేదన విని చలించిపోయారు. టీడీపీ అధికారంలోకి రాగానే హత్య కేసును సీబీఐకి అప్పగించి అందరికి శిక్ష పడేలా చేస్తానని పేర్కొన్నారు. తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఇంతవరకు అనంతబాబుపై ఈగ కూడా వాలలేదు. ఇచ్చిన మాట ప్రకారం లోకేశ్ ఈ కేసుపై ప్రత్యేక దృష్టిసారించాల్సి ఉన్నా ఆ పని చేయడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో జిల్లా పోలీసుశాఖ సైతం నాటి కేసుల వివరాలు సర్కారుకు పంపినా ఇంకా చలనం లేదు. వాస్తవానికి ఈ హత్యకేసును ప్రభుత్వం లోతుగా పునర్విచారించే అవకాశం ఉన్నా ఆ దిశగా అడుగులు పడడంలేదు. ఈ కేసుపై సీనియర్ న్యాయవాది, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ నిందితుడు, ఆయనకు సహకరించిన అందరూ దర్జాగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఉనప్పుడు అనంతబాబుపై పోలీసులు వేసిన ఛార్జిషీటులో అనంతబాబుపై అసలు రౌడీషీట్ లేదని పేర్కొన్నారని, ఆ తర్వా త తాము పోరాడితే రౌడీషీట్ ఉందని న్యాయ స్థానానికి తెలిపారన్నారు. ఇప్పటికైనా కేసును లోతుగా విచారించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.



గో..గో.. గోల్డ్!

- 24 క్యారెట్ తులం రూ.86,510
- 22 క్యారెట్ తులం రూ.79,300
- లక్షకు చేరువలో వెండి ధర

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

గోల్డ్ ధర.. గో..గో.. గోల్డ్ అని ఎవరో తరుముతున్నట్టు పరుగులు పెడుతోంది. సామాన్య మధ్యతరగతి ప్రజలకు దడ పుట్టిస్తోంది. 10గ్రాముల ధర రూ.లక్ష అవుతుందేమోననే ప్రచారం జరుగుతోంది. వెండి ధర సైతం పెరుగుతోంది. కిలో వెండి ధర రూ.లక్షకు చేరువగా ఉంది. జనవరి నుంచి ఫిబ్రవరికి కేవలం నెల రోజుల్లో ధరలు భారీగా పెరిగాయి. జనవరి ఒకటో తేదీన 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.71,500గా ఉంది. జనవరి నుంచి గురువారం నాటికి రూ.7,800 పెరిగి 10 గ్రాముల ధర ఏకంగా రూ.79,300కు చేరింది. రెండు రోజులుగా ఇదే ధర కొనసాగుతోంది. ఇదే పెరుగుదల కొనసాగితే 10 గ్రాముల ధర రూ. 80 వేలకు చేరవచ్చు. నెమ్మదిగా రూ.లక్షకు చేరుతుం దేమోననే అంచనాలున్నాయి. 24 క్యారెట్ 10 గ్రాముల ధర జనవరి 1న రూ.78 వేలుగా ఉంది. గురువారం రూ.86,510కు చేరింది. శుక్రవారం అదే ధర కొనసాగింది. నెల రోజుల్లో రూ.8,500 పెరిగింది. మాఘమాసం పెళ్లిళ్ల సీజన్ కావడంతో ధరల పెరుగుదల అదనపు భారమే.

కేజీ వెండి రూ.98,800

వెండి ధరలు పెరిగిపోతున్నాయి. జనవరి 1న 88,400గా ఉన్న ధర గురువారం నాటికి రూ. 99 వేలకు చేరింది. మరో వెయ్యి పెరిగితే కిలో వెండి ధర రూ.లక్షకు చేరుకునేది. కానీ శుక్రవారం రూ.200 తగ్గి 98,800కు చేరింది. జనవరి నుంచి రూ. 10,600 పెరిగింది.



కేశవరంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు

కేశవరం ప్రభుత్వ భూములపై రుడా ఆరా!

- పారిశ్రామికవాడ ఏర్పాటుకోసం త్వరలో ఆయా భూముల పరిశీలన
- వేములపల్లి ఏపీఐఐసీ భూములను ఇళ్ల స్థలాలుగా మార్చేసిన గత ప్రభుత్వం
- దీంతో కేశవరం భూములపై దృష్టి

మండపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రుడా పరిధిలోని మండపేట మండలం కేశవరం పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భూములు 33 ఎకరాలపై రుడా అధికారులు ఆరా తీస్తున్నారు. రాజమహేంద్రవరం నగరానికి సమీపంలోనే కేశవరంలో సర్వే నెంబరు 81, 82, 85లలో 36 ఎకరాల వరకు ఈ ప్రభుత్వ భూములు ఉన్నాయి. ప్రస్తుతం రెవెన్యూశాఖ ఆధీనంలో ఉన్న ఈ భూములను సద్వినియోగం చేసేలా కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా ఇక్కడ చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేలా చర్యలు చేపట్టింది. గతంలో ద్వారపూడి పంచాయతీ పరిధిలోని వేములపల్లిలో ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వానికి చెందిన 33 ఎకరాలను సేకరించి రూ.6 కోట్ల వ్యయంతో రోడ్లు, వంతెనలు, ఇతర వసతులు కల్పించారు. పారిశ్రామికంగా ఇక్కడ అభివృద్ధికి పునాదులు పడుతున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఆ భూములను జగనన్న లేఅవుట్‌గా మార్చేసి ఇళ్ల స్థలాలుగా ఇచ్చేశారు. దాంతో ద్వారపూడిలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు నిలిచిపోయింది. ఇప్పుడు మళ్లీ మండపేట మండలం కేశవరంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఎలా ఉంటుందనే ఆలోచనతో రుడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఈమేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి సమాచారం సేకరించడంతోపాటు సంబంధిత రెవెన్యూ అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. కేశవరంలో ఇప్పటికే పలు పరిశ్రమలు, శీతలపానీయాల పరిశ్రమ ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు యువ పారిశ్రామికవేత్తలు తయారయ్యే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే కేశవరంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులు భారీ గోతులు చేసి మరీ గ్రావెల్‌ను తరలించుకుపోవడంతో గోతులమయంగా ఆయా భూములు మారిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వానికి చెందిన భూముల్లో గ్రామ పంచాయతీ కంపోస్టు యార్డుకు సంబంధించి ఐదెకరాలను కేటాయించారని సమాచారం. ఇక్కడ పారిశ్రామికవాడ ఏర్పాటు చేస్తే కంపోస్టు యార్డుకు కేటాయించిన స్థలం రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు. కేశవరంలో ప్రభుత్వ భూములు ఎంతమేరకు ఉన్నాయన్న దానిపై మండపేట మండల తహశీల్దార్ తేజేశ్వరరావును వివరణ కోరగా 33 ఎకరాల ప్రభుత్వ భూములను తమ ఆధీనంలో ఉంచుకున్నామన్నారు. ప్రభుత్వ అవసరాల మేరకు భూమిని దేనికైనా వాడుకునే వీలుందన్నారు. ఇప్పటికే తమ నుంచి ఖాళీ భూములపై ప్రభుత్వం సమాచారం తీసుకుందని చెప్పారు. ఇదిలా ఉండగా కేశవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ తమ పంచాయతీ నుంచి భూములకు సంబంధించిన సమాచారం, రికార్డులను సేకరించారని.. త్వరలోనే రుడా అధికారులు భూముల పరిశీలన చేసి ఇవి దేనికి అనుకూలమనే అంశం పరిశీలిస్తామని చెప్పినట్టు తెలిపారు.



మహాకుంభమేళాలో ప్రదర్శన నిర్వహిస్తున్న నాగబాబు గరగ బృందం

మహాకుంభమేళాలో గరగ బృందం ప్రదర్శన

అంబాజీపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన పసుపులేటి నాగబాబు కళాకారుల బృందం ప్రదర్శన నిర్వహించారు. సౌత్ జోన్ కల్చర్ సెంటర్ పిలుపు మేరకు నాగబాబు సారథ్యంలో శ్రీ విజయదుర్గ సంగీత, నృత్యకళాక్షేత్రానికి చెందిన 15 మంది కళాకారుల బృందం మహాకుంభమేళాలో పాల్గొని 6, 7, 8 తేదీల్లో గరగ నృత్యాలు, శూలాల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను దేశంలోని ప్రముఖులు పలువురు వీక్షించినట్టు నాగబాబు తెలిపారు. కాగా నాగబాబు కళాకారుల బృందం 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాలో, 2021లో వారణాశిలో జరిగిన గంగా ఉత్సవ్‌లో సౌత్ సెంట్రల్ జోన్స్ ద్వారా ప్రదర్శన అందించామని నాగబాబు తెలిపారు. అలాగే గతంలో నాగబాబు బృందం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన పలు కార్యక్రమాల్లో కళాకారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.

నేడు ద్రాక్షారామ భీమేశ్వరుడి కల్యాణం

7

భీష్మ ఏకాదశి దర్శనం కోసం రత్నగిరిపై పోటెత్తిన భక్తులు



అల్లవరం మండలం ఓడలరేవులో ఓఎన్జీసీ వైఖరిపై మాట్లాడుతున్న సర్పంచ్

'ఓడలరేవు దత్తత అభివృద్ధిని విస్మరిస్తే ఓఎన్జీసీపై పోరు'


అల్లవరం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కృష్ణాగోదావరి బేసిన్ పరిధిలో 30ఏళ్లుగా చమురు నిక్షేపాలు తరలించుకుపోతున్న ఓఎన్జీసీ స్థానికులకు ఉపాధి, ఓడలరేవు గ్రామ దత్తత, అభివృద్ధిపై ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే టెర్మినల్స్‌లో ఓఎన్జీసీ కార్యకలాపాలను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు. ఓడలరేవు ముత్యాలమ్మ ఆలయంవద్ద సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ అధ్యక్షతన గ్రామస్తులు, నాయకులు సమావేశమై ఓఎన్జీసీ నిర్లక్ష్యంపై ధ్వజమెత్తారు. అర్హులైన స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, ప్లాంటు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టపచాలని, ఓడలరేవు బీచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండు చేశారు.

కమనీయం.. రమణీయం

లక్ష్మీనరసింహుడి కల్యాణం

● అంతర్వేది పుణ్యక్షేత్రంలో అంగరంగ వైభవంగా వేడుక

అంతర్వేది, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నవ నారసింహ క్షేత్రాల్లో అగ్రగామి అయిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కల్యాణోత్సవ శోభతో వెల్లివిరిసింది. వేద మంత్రోచ్చారణలతో సకల దేవతల ఆశీర్వచనాలతో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారు ఉభయ దేవేరులైన భూదేవి, శ్రీదేవిను కల్యాణ మాడారు. శ్రీ వైఖానస ఆగమానుసారం వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఆలయ స్థానాచార్యులు వింజమూరి రామలింగాచార్యులు, ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాసకిరణ్, వేదపండితులు చింతా వేంకటశాస్త్రి వారి సమక్షంలో అర్చక బృందం పేరూరు ఉద్దండ పండితులు కల్యాణాన్ని నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సాగిన ఈ కల్యాణ తంతును భక్తులు తన్మయత్వంతో చూసి తరించారు. అంతర్వేదిలో శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణం శుక్రవారం దశమి రాత్రి 12.55 గంటలకు (తెల్లవారితే శనివారం) మృగశిర నక్షత్రయుక్త వృశ్చికలగ్నమందు అంగరంగ వైభవంగా జరిగింది. వైష్ణవ సంప్రదాయబద్ధంగా వేదపండితులు, అర్చక స్వాములు కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ ముహూర్తానికి జీలకర్ర, బెల్లం స్వామివారి శిరస్సుపై ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాసకిరణ్, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల శిరస్సులపై సహాయ అర్చకులు ఉంచారు. ఆలయం ముందు నిర్మించిన శాశ్వత షెడ్లలో భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసీనులై స్వామివారి కల్యాణం వీక్షించారు. ఉభయ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన కల్యాణాన్ని భక్తులు ఆద్యంతం వీక్షించారు. అనంతరం తెల్లవారుజామున దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఎదురు చూశారు.



స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

● ఎదురు సన్నాహంతో శ్రీకారం..

రాత్రి 11 గంటలకు ఎదురు సన్నాహంతో కల్యాణ తంతు ప్రారంభమైంది. అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరుకు చెందిన ఆలయ ఫౌండర్, ఫ్యామిలీ మెంబరు రాజా కలిదిండి కుమార రామ గోపాలరాజా బహదూర్ శ్రీవారి తరపున, అర్చక స్వాములు అమ్మవారి తరపున వివాహ కర్తలుగా వ్యవహరించారు. ఆలయం నుంచి తొలుత స్వామివారిని తర్వాత అమ్మవార్లను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు, అధికారులు పల్లకీలో వేర్వేరుగా కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. శ్రీవారు-అమ్మవార్లకు అంతర్వేదికరకు చెందిన డాక్టర్ పోతురాజు సూర్యవెంకట సత్యనారాయణ, కుటుంబీకులు గతంలో ఇచ్చిన ఆభరణాలను అర్చకులు అలంకరించారు. కల్యాణం నిర్వహణలో ఆనవాయితీ ప్రకారం పేరూరు వేదపండితులు వచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి తలంబ్రాలను పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పాలమూరి కుటుంబీకులు తీసుకువచ్చారు.

● స్వామి, అమ్మవార్లకు మధుపర్కాలు..

కల్యాణానికి ముందు దేవస్థానం తరపున ఆలయ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధిగా రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్, మొగల్తూరు రాజావారు ఆలయ ఫౌండర్ రాజా కలిదిండి కుమార రామగోపాల రాజా బహదూర్, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జేసీ టి.నిశాంతి, అమలాపురం ఆర్డీవో కె.మాధవి, ఎస్పీ బీ.కృష్ణారావు, ఆలయ అధికారులు, భక్తులు శ్రీస్వామి-అమ్మవార్లకు మధుపర్కాలు సమర్పించారు.

● అద్భుతంగా విద్యుత్ అలంకరణలు..

స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా అంతర్వేది పుణ్యక్షేత్రం విద్యుత్ అలంకరణల నడుమ రంగురంగులతో భక్తులకు కనువిందు చేస్తుంది. భక్తుల రద్దీ ఉన్న ప్రతి ప్రధాన కూడలిలో కల్యాణోత్సవాలను తిలకించేలా పన్నెండు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటుచేసి గ్రామ పురవీధుల ముఖద్వారాలను సుందరంగా విద్యుత్ కాంతులతో అలంకరించారు.స్వామివారి అంతరాలయం, బేడ మండపం, రాజ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం, పశ్చిమ ముఖద్వారం, కల్యాణ మండపద్వారాం, కల్యాణ మండపాలను బెంగుళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పచ్చిపూలతో సుందరాతిసుందరంగా అలంకరించారు. అలాగే కల్యాణ మండపం, ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. అయోధ్య, వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, పరమశివుడు, నరసింహస్వామి, పాతాలభైరవి, వివిధ సెట్టింగ్‌లతో ఆలయ పుణ్య క్షేత్రమంతా అలంకరించారు.

భక్తజన హారతి



కల్యాణోత్సవాల్లో భాగంగా రథసప్తమి రోజు మొదలుకుని తొమ్మిది రోజుల పాటు వేకువజామున భక్తులు సముద్రస్నానాలు ఆచరించడం ఆనవాయితీ. దీంతో పవిత్ర సాగరసంగమంగా పేరొందిన అంతర్వేది తీరం భక్తులతో కిటకిటలాడుతోంది. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. బ్రహ్మదేవునిచే ప్రతిష్ఠింపబడిన క్షేత్రపాలకుడు నీలకంఠేశ్వరుడుతో పాటు క్షేత్రసంరక్షకుడు ఆంజనేయస్వామి, స్వామి వారి సోదరి గుర్రాలక్కమ్మ, శ్రీ వశిష్ఠ ఆశ్రమ ఆలయాల్లో భక్తులు పూజలు గావించారు. కృష్ణా జిల్లా నుంచి రెండు రోజుల ముందే వచ్చిన భక్తులు కల్యాణ మండపం సమీపంలో నిద్రిస్తూ కల్యాణాన్ని తిలకించారు.



కల్యాణాన్ని తిలకిస్తున్న మంత్రి సుభాష్, కలెక్టర్, ఎస్పీ, తదితరులు



స్వామివారికి బంగారు ఆభరణాలతో అలంకరణ



కల్యాణోత్సవాల్లో స్వామివారికి అలంకరించిన ఆభరణాలు

అంతర్వేది, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా పది సంవత్సరాల నుంచి స్వామివారి పూర్వ నగలను బ్యాంకులో ఉంచి ప్రస్తుతం కొత్త ఆభరణాలతో అలంకరిస్తున్నారు. స్వామివారి కల్యాణ సమయంలో స్వామివారి కుందనపు కిరీటం ధరిస్తారు. వక్షస్థలం, శంఖుచక్రాలు, అనేక బంగారు ఆభరణాలు ధరించే స్వామివారిని దర్శించుకోవడం వల్ల జన్మజన్మల పుణ్యఫలం వస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ ఆభరణాలన్నీ వజ్ర వైఢూర్యాలు, మరకత మాణిక్యాలు వంటివి పూర్వకాలంలో మహారాజులు సమర్పించారని చెబుతారు. పూర్వపు ఆభరణాలు శిథిలావస్థకు చేరుకోవడం వల్ల బ్యాంకుల్లో భద్రపరిచారు. అంతర్వేదికర గ్రామంలో ఉన్న అంతర్వేదికి చెందిన దివంగత డాక్టర్ పోతురాజు సూర్యవెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులచే ఉత్సవమూర్తులకు మాత్రం సాదా ఆభరణాలు తయారుచేయించి వాటిని వార్షికంగా ఉత్సవాలకు అలంకరిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం వాస్తవ్యులు మిరియాల గాంధీ దంపతులు స్వామివారికి బంగారు శఠగోపాన్ని, పూణె వాస్తవ్యులు వేంకటేశ్వరా హేచరీసంస్థ నిర్వాహకులు స్వామివారికి బంగారు పంచపాత్రలు, ఉద్ధరిణిలు, బిందె, పళ్లెం, బంగారు ఆభరణాలు సమర్పించారు.

పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం



పంచముఖ ఆంజనేయ స్వామి వాహనంపై స్వామివారి గ్రామోత్సవం

శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు శృంగవరప్పాడు వాస్తవ్యులు రావి సత్యనారాయణమూర్తి, నరసింహస్వామివారిచే నిర్మితమైన పంచముఖ ఆంజనేయస్వామివారి వాహనంపై స్వామివారి గ్రామోత్సవం ఘనంగా జరిపారు. గ్రామపురవీధుల్లో స్వామివారు గ్రామోత్సవం జరగ్గా భక్తులంతా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టారు. అదే విధంగా రాత్రి తొమ్మిది గంటలకు అంతర్వేది పల్లిపాలెం అగ్నికుల క్షత్రియులచే నిర్మితమైన కంచుగరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. భక్తులంతా స్వామి వారి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని కల్యాణ మండపానికి తీసుకునివెళ్లారు. కార్యక్రమంలో ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ రాజాకలిదిండి కుమార రామ గోపాలరాజా బహుదూర్, జేసీ నిషాంతి, అమలాపురం ఆర్డీవో కె.మాధవి, డీసీ డీఎల్వీ రమేష్‌బాబు, ఆలయ ఏసీ వి.సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ దిరిశాల బాలాజీ, ముప్పర్తి నాని, గుబ్బల ఫణికుమార్, పినివెట్టి బుజ్జి, గుబ్బల శ్రీను, ఆకన బాబ్జినాయుడు, బైరా నాగరాజు, సర్పంచ్ పోతురాజు నరసింహారావు (కిశోర్), ఎంపీపీ వీరా మల్లిబాబు, వలవల రాంబాబు, పోతురాజు వెంకటకృష్ణ, వనమాలి మూలాస్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కొపనాతి కృష్ణమ్మకు భారీ గజమాల

ఆలయానికి అగ్నికుల క్షత్రియులు, కొపనాతి కృష్ణమ్మ వారసులు భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి భారీ గజమాల సమర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అగ్నికుల క్షత్రియులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే ఉత్సవాల్లో సఖినేటిపల్లి, మామిడికుదురు, మలికిపురం మండలాలకు చెందిన సుమారు 200 మందికి పైగా స్కౌట్ విద్యార్థులు పాల్గొని సేవలందించారు. భజరంగదళ్, విశ్వహిందూపరిషత్, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఉత్సవాల్లో సేవలు చేసేందుకు ముందుకు వచ్చారు. వైద్యం, తాగునీరు, పారిశుధ్యంపై అధికారులు దృష్టిసారించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆలయానికి చేరుకున్న గజమాల →



● వెంకన్న పట్టు వస్త్రాలు..



పట్టు వస్త్రాలు అందిస్తున్న టీటీడీ సభ్యులు

మాఘమాసంలో దశమిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి 12.55 గంటలకు జరిగిన స్వామివారి దివ్య తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం, శృంగేరీ పీఠం, అన్నవరం దేవస్థానాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ సాంప్రదాయాలతో అర్చకులు, అధికారులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన సభ్యులకు ఘనస్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం పట్టువస్త్రాలను ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, అర్చకులు కల్యాణ మహోత్సవానికి తీసుకువెళ్లారు.

● కల్యాణం టిక్కెట్ రూ.200



స్వామివారి కల్యాణం టిక్కెట్

అంతర్వేది, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఆరు బయట జరిగే కల్యాణోత్సవాల్లో అంతర్వేది పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి దివ్య తిరు కల్యాణ మహోత్సవం వీక్షించడానికి ఉభయ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షలాది మంది తరలివచ్చారు. రెవెన్యూ, దేవదాయ శాఖల ఆధ్వర్యంలో జరిగే స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఆలయం వద్దనున్న కౌంటర్‌లో రూ. 200 చొప్పున ఉదయం నుంచి 1500 కల్యాణం టిక్కెట్లను తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు విక్రయించారు. సుమారు మూడు వేల మంది కల్యాణాన్ని ప్రత్యక్షంగా తిలకించారు. అలాగే లక్షలాది మంది భక్తులు 12 ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.

● నేడు స్వామివారి రథోత్సవం

స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం భీష్మఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభం కానుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు శుక్రవారం రాత్రికే రథం వద్ద అరటి పండ్లు, గుమ్మడికాయలు, ధాన్యం కుచ్చులను వాహనకారులకు అందజేశారు. వాటితో వాహనకారులు రథాన్ని అలంకరించారు.

ఆకట్టుకున్న విడాకులు కావాలి నాటిక



విడాకులు కావాలి నాటికలో సన్నివేశం

గొల్లప్రోలు రూరల్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి అపర్ణా కళాతోరణ బత్తుల మురళీకృష్ణ కళావేదికపై మార్కండేయ నాటకళాపరిషత్ ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల నాటిక పోటీలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రెండోరోజు ప్రదర్శించిన 'విడాకులు కావాలి నాటిక' ప్రేక్షకులను ఆకట్టుకుంది. జీవితంలో దంపతుల మధ్య అభిప్రాయ భేదాలు, చిన్నచిన్న సమస్యలు సహజమేనని, అంతమాత్రాన విడాకులు తీసుకోవడం సమంజసం కాదని చాటిచెప్పడమే ఈ నాటిక సారాంశం. దీన్ని వల్లూరి శివప్రసాద్ రచించగా, గంగోత్రి సాయి దర్శకత్వం వహించారు.

● జనరల్ బోగీ కష్టాలు అన్నీఇన్నీ కావు

రైళ్లల్లోని జనరల్ బోగీల్లో ప్రయాణించే ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్టు కొలకలూరి సాయి ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించారు. జనరల్ బోగీలు తగ్గిపోవడం, అందులో ప్రయాణించే వారి వివరాలు రైల్వేశాఖ వద్ద లేక ఏదైనా విపత్తు జరిగినప్పుడు తలెత్తుతున్న పరిణామాలు గురించి తెలియజెప్పారు. కథను పీటీ మాధవన్ రచించగా, గోపరాజు విజయ్ దర్శకత్వం వహించారు. దీనిలో భాగంగా కార్యక్రమానికి హాజరైన హైకోర్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్ అత్తిన వేణుగోపాలరావును మార్కండేయ నాటక కళాపరిషత్ అధ్యక్షుడు పడాల రవి, ఇతర ప్రతినిధులు సత్కరించారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

అమలాపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు సంబంధించిన కేసులు కూడా లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తారన్నారు. ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారన్నారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, రాజీ పడ దగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తారన్నారు.

కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సునీత కోరారు.

'స్పేసెస్'లో స్పందన యువజనోత్సవాలు



మాట్లాడుతున్న శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్

తుని రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో స్పందన యువజనోత్సవాలు శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ యూత్ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. సంగీతం, సాహిత్యం, నృత్యం, థియేటర్ ఆర్ట్స్, ఫైన్ ఆర్ట్స్, క్రీడల నందు సుమారు 30 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి, అతిథులు, మోడరేటర్ జి.గ్లోరియా, జూనియర్ లెక్చరర్ ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్, హంసవరం, శాంతికపోతాలు ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థి అతిథులతో మోడరేటర్ గ్లోరియా నిర్వహించిన ప్యానల్ డిస్కషన్‌లో కెరియర్‌లో సాఫ్ట్ స్కిల్స్‌పాత్రఅనే అంశంపై విద్యార్థి అతిథులు తమ అభిప్రాయాలను తెలిపారు. విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ ఓటమి మాట లేదు ఆడే వాళ్ళకి అనే వేటూరి పాటను ఉదహరిస్తూ నిరంతరం ప్రయత్నించడం ద్వారా గెలుపు సాధ్యమవుతుందని, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి స్పందన ఒక వేదిక కాగలదని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ హెచ్ఆర్ వీవీఎస్‌బీ బంగార్రాజు, వైస్ ప్రిన్సిపాల్ పెనుగొండ సుబ్బారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జనార్దనుడి రథోత్సవం



ముస్తాబైన ఆలయ పరిసరాలు

ధవళేశ్వరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ధవళగిరిపై వెలసిన లక్ష్మీజనార్దన స్వామి రథ, కల్యాణోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల కోసం పంచాయతీ ఆధ్వర్యంలో నది ఒడ్డున షవర్లు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక శిబిరాలను అందుబాటులో ఉంచారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ, బ్రాహ్మణ సేవా సంఘం, వివిధ సేవా సంఘాలు, జనసైనికుల ఆధ్వర్యంలో అల్పాహారం, అన్నదానం, పులిహోర, మజ్జిగ, మంచినీరు వితరణకు ఏర్పాట్లు చేశారు. రథోత్సవం సాగే రహదారిపై విద్యుత్ నిలిపివేసి సర్వీస్ వైర్లను తొలగించడం వల్ల రహదారి పొడవునా జనరేటర్ ద్వారా ఫ్లడ్‌లైట్లు వెలిగే విధంగా తీర్చిదిద్దారు. పోలీసుల భారీ బందోస్తుతో రథోత్సవం వేళ ధవళేశ్వరం ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిపివేసి ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు.

డెల్టాకు 8,650 క్యూసెక్కుల నీటి విడుదల

ధవళేశ్వరం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రబీ పంటల అవసరాల నిమిత్తం కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు 8,650 క్యూసెక్కుల నీటిని అధికారులు శుక్రవారం విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,450, మధ్య డెల్టాకు 1,800, పశ్చిమ డెల్టాకు 4400 క్యూసెక్కులు చొప్పున జలాలు విడుదలయ్యాయి.

ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 9.85 అడుగులుగా నమోదు కాగా, నీటి లభ్యత 8882 క్యూసెక్కులుగా నమోదయ్యింది.

అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామికి ..

అన్నవరం దేవస్థానం పట్టు వస్త్రాలు

● సమర్పించిన ఈవో సుబ్బారావు దంపతులు



స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఈవో సుబ్బారావు

అన్నవరం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దివ్య కల్యాణానికి అన్నవరం దేవస్థానం తరపున ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. వీటిని అంతర్వేది ఉత్సవాల అధికారి డీఎల్వీ రమేష్‌బాబు, సహాయ కమిషనర్ సత్యనారాయణకు అందజేశారు. అన్నవరం అధికారులకు వారు స్వాగతం పలికారు. వారి వెంట దేవస్థానం వేదపండితుడు శివ , తదితరులు వున్నారు.

● వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక భోజనశాల

రత్నగిరికి విచ్చేసే వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక భోజనశాలను శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటివరకు అందరికీ ఒకే భోజనశాలలో అన్నప్రసాదం వితరణ చేస్తుండగా వృద్ధులు, దివ్యాంగ భక్తుల అవస్థలను చూసి ఈవో వెంటనే ప్రత్యేక శాల ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

దీంతో పాత సీఆర్వో కార్యాలయ దిగువ అంతస్తులో హాలును పార్టీషన్ చేయగా పీఆర్వో కృష్ణారావు ప్రారంభించారు. ఒకేసారి 200 మంది భోజనం చేసేలా సౌకర్యం కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అన్నదాన విభాగ అధికారులు రామకృష్ణ, కంచిబొట్ల రాంబాబు, బండారు రమణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్ధివినాయకుడి కలముల పంపిణీ

అయినవిల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి శ్రీసిద్ధి వినాయకుని సన్నిధిలో స్వామి వారి చెంత ఉంచి పూజించిన కలములను శని, ఆదివారాల్లో భక్తులకు పంపిణీ చేయనున్నట్టు ఆలయ సహాయ కమిషనర్, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. విఘ్నేశ్వరస్వామి వారి చెంత ఉంచి పూజించిన కలములతో పరీక్షలు రాస్తే దిగ్విజయంగా ఉంటుందని భక్తుల విశ్వాసం.



అయినవిల్లిలో పంపిణీకి సిద్ధం చేసిన కలములు

శుభ కార్యానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం

● భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు



సంఘటనా స్థలంలో ఉన్న రాజేశ్వరిని పరీక్షిస్తున్న 108 సిబ్బంది, గాయపడిన వెంకటేశ్వరరావును ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

రాజానగరం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి):తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువు జాతీయ రహదారి గైట్ కళాశాల సమీపం లో శుక్రవారం రోడ్డుప్రమాదం జరిగింది. దీంతో భార్య అక్కడికక్కడే మృతిచెందగా, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. తూర్పుగోదావరిజిల్లా రాజ మహేంద్రవరంరూరల్ బొమ్మూరుకు చెందిన వాకలపూడి రాజేశ్వరి(65), భర్త వెంకటేశ్వరరావు కలిసి మోటార్ సైకిల్‌పై రాజానగరం మండలం పల్లకడియంలో జరిగే ఓ శుభకార్యానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో సరిగ్గా అశోక్ లేల్యాండ్ షోరూమ్ వద్దకు వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను లారీ వెనుక నుంచి వచ్చి ఢీకొంది. 108 సిబ్బంది క్షతగాత్రురాలిని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. కాగా వెంకటేశ్వరావు తలకు, చేతులకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమా దానికి కారణమైన లారీ ఆప కుండా వెళ్లిపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. చివరికి తూర్పుగోనగూడెం సమీపంలో పట్టుకున్నారు. రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ పర్యవేక్షణలో ఎస్‌ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కోటనందూరు, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బొద్దవరం గ్రామానికి చెందిన సుర్ల అప్పలనాయుడు (30) ఈనెల 2వ తేదీ రాత్రి పని ముగించుకుని మోటారుసైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా హెరిటేజ్ పాల డెయిరీ సమీపంలో ప్రమాదానికి గురయ్యాడు. వెంటనే స్థానికులు అతడిని 108 అంబులెన్సులో తుని ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ టి.రామకృష్ణ తెలిపారు.

ఏలేరు కాలువలో పడి వ్యక్తి మృతి



కిర్లంపూడి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా కిర్లంపూడి మండలం భూపాలపట్నంలో ఒక వ్యక్తి ఏలేరు కాలువలో పడి మృతి చెందాడు. భూపాలపట్నం గ్రామానికి చెందిన వి.రామకృష్ణ (60) పనికి వెళ్లి వస్తుండగా ఏలేరు కాలువ బ్రిడ్జిపై కళ్లు తిరిగికాలువలో పడిపోయి మృతి చెందాడు. ఎస్‌ఐ సతీష్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

గండేపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ శివారున శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయాలపాలయ్యారు. తాడేపల్లి నుంచి రాయగడ వెళ్తున్న కారు మల్లేపల్లి గ్రామ శివారుకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో కారు పల్టీలు కొట్టింది. అందులో వున్న దంపతులకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం జగ్గంపేట ఆసుపత్రికి తరలించారు.

నేడు ద్రాక్షారామ భీమేశ్వరుడి దివ్య కల్యాణం



ద్రాక్షారామ భీమేశ్వరస్వామి



స్వామి కల్యాణ మహోత్సవానికి సిద్ధమవుతున్న వేదిక

● రాత్రి 11.05 గంటలకు సుముహూర్తం ● శోభాయమానంగా భీమేశ్వరాలయం ముస్తాబు



మాణిక్యాంబ అమ్మవారు

ద్రాక్షారామ, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధిగాంచిన పురాతన శైవక్షేత్రం, పంచారామం ద్రాక్షారామలో ఉన్నమాణిక్యాంబసమేత భీమేశ్వరస్వామివారి దివ్యకల్యాణం ఫిబ్రవరి 8న శనివారం జరుగుతుంది. స్వయంభువుడు శ్రీభీమేశ్వరస్వామివారు, ద్వాదశ శక్తిపీఠం మాణిక్యాంబ అమ్మవారికి, క్షేత్రపాలకులు శ్రీలక్ష్మీసమేత నారాయణస్వామివారు, శ్రీచండిక సమేత సూరేశ్వరస్వామివార్లకు ఒకే వేదికపై శనివారంరాత్రి ఆరుద్ర నక్షత్ర తులాలగ్నమందు రాత్రి 11.05 నిమిషాలకు ఏకకాలమందు కల్యాణ మహోత్సవం జరుగుతుంది.

లక్ష రుద్రాక్షలతో పూజ

శనివారం ఉదయం 5.45 గంటలకు కల్యాణ మూర్తులను ఆహ్వానిస్తారు. స్వామి కల్యాణమహోత్సవం పురస్కరించుకుని ఉదయం 8.15గంటలకు భీమేశ్వరుడికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుంది. అనంతరం వ్యాపారవేత్త సత్తి సుబ్బారెడ్డి దంపతుల సౌజన్యంతో స్వామికి లక్ష రుద్రాక్షలతో పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 3.30గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణం, 6గంటలకు నందివాహనంపై స్వామి నగరోత్సవం జరుగుతుంది. అనంతరం రాత్రి 11.05 గంటలకు పుష్పాలంకృతమైన కల్యాణవేదికపై స్వామివార్ల కల్యాణమహోత్సవం దేవస్థానం బ్రహ్మదేవులపల్లి పణిరామకృష్ణ, అర్చక, వేదపండిత బృందంచే జరుగుతుంది. తిరుమల తిరుపతి దేవస్థానం స్వామి,అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

11న రథోత్సవం, 13న తెప్పోత్సవం

9న గరుడవాహనంపై స్వామివారి నగరోత్సవం జరుగుతుంది. 10న ఉదయం 10గంటలకు స్వామి నగరోత్సవం, రాత్రి 5.45గంటలకు స్వామివార్ల సదస్యం, రాత్రి8.00 గంటలకు సర్వ వాహనములపై స్వామివారి నగరోత్సవం జరుగుతుంది. 11న మధ్యాహ్నం 2.55 గంటలకు భీమేశ్వరుడి రథోత్సవం, సాయం త్రం 6.00 గంటలకు వేగాయమ్మపేట ఆస్థాన మండపంలో స్వామివార్ల ఆస్థాన పూజ జరుగుతుంది. 12న ఉదయం 7.55గంటలకు స్వా మి వసంతోత్సవం, నాకబలి, తదుపరి త్రిశూ ల, శ్రీ చక్రస్నానం జరుపుతారు. 13న రాత్రి 6.35 గంటలకు సప్తగోదావరినదిలో స్వామివా రి తెప్పోత్సవం నిర్వహిస్తారు. 14న రాత్రి 7.05లకు స్వామివారి శ్రీపుష్పోత్సవం జరుగుతుంది.

శోభాయమానంగా కల్యాణ వేదిక

భీమేశ్వరస్వామి కల్యాణమహోత్సవాలు పురస్కరించుకుని ఆలయంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయ అంతర ప్రాంగణంలో శోభాయమానంగా కల్యాణ వేదికను భారీగా తీర్చిదిద్దారు. స్వామి కల్యాణం వేలాది మంది తిలకించేందుకు ప్రత్యేకంగా పందిర్లు ఏర్పాటుచేశారు. ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేశారు. కల్యాణ మహోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులకు స్వామి తీర్థప్రసాదాలతోపాటు, స్వామివారి కల్యాణ ముత్యాల తలంబ్రాలు అందజేస్తామని ఆలయ ఈవో, సహాయకమిషనర్ అల్లు వెంకట దుర్గా భవానీ తెలిపారు.



రాష్ట్ర యూత్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించే పిఠాపురంలోని బాస్కెట్‌బాల్ క్రీడామైదానం

నేటి నుంచి రాష్ట్ర యూత్ బాస్కెట్‌బాల్ పోటీలు

● పిఠాపురంలో నాలుగురోజులపాటు నిర్వహణ

పిఠాపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాతబస్టాండు వద్దగల మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నుంచి మాజీ మంత్రి కొప్పన మోహరావు, రమాదేవి స్మారక 8వరాష్ట్ర యూత్ బాలబాలికల బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు జరుగనున్నాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, ఇన్ తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ వరకూ డే అండ్‌నైట్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు నుంచి బాలబాలికల జట్లు పాల్గొననున్నాయని బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జా మాణిక్యాలరావు(అయలు) తెలిపారు. పిఠాపురంలో బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించనున్న నేపథ్యంలో మునిసిపల్ పాఠశాల ఆవరణలోని బాస్కెట్‌బాల్ క్రీడా మైదానాన్ని సిద్ధం చేశారు. పోటీలకు తరలివచ్చే క్రీడాకారులకు వసతి ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ముగిసిన ఆలిండియా లాన్ టెన్నిస్ పోటీలు


● బాలురలో ఏపీ, బాలికల్లో తెలంగాణ విజేతలు

కాకినాడఅర్బన్, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): మూడురోజులుగా కాకినాడజిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న అండర్-16 లాన్ టెన్నిస్ పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం సింగిల్స్‌లో ధ్రువ్ (తమిళనాడు)పై విన్సెంట్ (ఏపీ)5-77-6 స్కోరుతో గెలుపొందాడు. బాలికల విభాగంలో జోహా(తెలంగాణ)పై గౌరిశ్రీ (తెలంగాణ)6-2,6-2 స్కోరుతో గెలుపొందారు. బాలికల డబుల్స్ విభాగంలో జోహా, సవర్ణికలపై జోషిత, సుమేరా 6-2, 6-4 స్కోరు తో విజయం సాధించారు. బాలుర డబుల్స్ విభాగంలో విన్సెంట్, తనీష్‌లపై ప్రమోద్, భవేష్‌లు 6-3, 4-6, 10-6 స్కోరుతో విజ యం సాధించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్ పాల్గొని విజేతలకు షీల్డులు, పతకాలు అంద జేశారు. లాన్ టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బీవీ రామ్‌కుమార్, డాక్టర్ గిరి, హెచ్ఎస్ శర్మ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఆలిండియా అండర్ 16 లాన్ టెన్నిస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

కమాండెంట్‌గా నాగేంద్రరావు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ముద్రగడ నాగేంద్రరావు

సర్పవరంజంక్షన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : కాకినాడ రమణయ్యపేట ఏపీఎస్పీ 3వ బెటాలియన్ కమాండెంట్‌గా ముద్రగడ నాగేంద్రకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అడిషనల్ కమాండెంట్‌గా విధులు నిర్వహించానని, తిరిగి కమాండెంట్‌గా రావడం ఆ నందంగా ఉందన్నారు. సిబ్బంది సంక్షేమంకోసం తనవంతు సహకారం అందిస్తానన్నారు. అడిషనల్ కమాండెంట్ ఎస్.దేవానందరావు మొక్క అందించి నాగేంద్రరావుకు స్వాగతం పలికారు. అనంతరం హెచ్ఏసీ కమాండెంట్ సీపీఏ రామకృష్ణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు బీఎస్ చంద్రశేఖర్, బి.శ్రీనివాస్‌బాబ్జి, ఆర్ఐలు విఠలేశ్వరరావు, రవిశంకర్, అజయ్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.



క్యూలైన్లు పరిశీలిస్తున్న ఈవో, అధికారులు, వసతి సరిపడక ఆలయ ప్రాంగణంలో విశ్రమిస్తున్న భక్తులు

భీష్మ ఏకాదశి దర్శనంకోసం పోటెత్తిన భక్తులు

● వసతులు దొరక్క భక్తుల అవస్థలు

అన్నవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): శనివారం భీష్మ ఏకాదశి పర్వదినాన సత్యదేవుడి దర్శనానికి శుక్రవారం రాత్రికే భక్తులు వేలాదిగా చేరుకున్నారు. భక్తులకు వసతి సరిపడక అవస్థలు ఎదుర్కొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత డార్మెటరీలు ఏర్పాటుచేశారు. శనివారం భక్తులు అధికసంఖ్యలో రానుండటంతో ఒంటిగంట నుంచి వ్రతాలు సర్వదర్శనాలను ప్రారంభించాలని సర్క్యులర్ జారీచేశారు. వ్రతాలు, దర్శనాలకు సంబంధించి భక్తులకు ఎక్కడా అసౌకర్యం లేకుండా అధికారులు ప్రత్యేకచర్యలు చేపట్టారు. పశ్చిమరాజగోపురంవద్ద హోల్డింగ్‌పాయింట్లను ఏర్పాటు చేశారు. ఆలయంలోపల వ్రతమండపాల ఖాళీని బట్టి భక్తులను లోపలకి అనుమతించాలని నిర్ణయించారు. త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ వాటర్‌పాయింట్లు, సేవా సంస్థ సభ్యుల ద్వారా త్రాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఏర్పాట్లను శుక్రవారం ఈవో వీర్ల సుబ్బారావు సిబ్బందితో పరిశీలించారు. శనివారం సుమారు 15 వేల వ్రతాలు జరిగి 80 వేలమంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తూ ఏర్పాట్లుచేశారు.

ఆర్చ్ బ్రిడ్జిపై స్లీపర్ల మార్పు

» గంటకు 130 కి.మీ. స్పీడు సామర్థ్యం

» 1997లో వేసిన సిమెంటు దిమ్మలకు మోక్షం



ఆర్చ్ బ్రిడ్జిపై స్లీపర్లు మారుస్తున్న టీఆర్టీ యంత్రం

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ఆర్చ్ బ్రిడ్జి రైల్వేట్రాక్ సేఫ్టీ మరమ్మతులు పూర్తయ్యాయని విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) నరేంద్ర ఎ.పాటిల్ పేర్కొన్నారు. చెన్నై-హౌరా సెక్షన్‌లో ఈబ్రిడ్జి ముఖ్యమైనదని తెలిపారు. ట్రాక్ రెనివల్ ట్రైన్(టీఆర్టీ) యంత్రాన్ని వినియోగించి అత్యంత వేగంగా పనులు పూర్తిచేశామన్నారు. కీలకమైన పనులను ఎంతో శ్రమించి పూర్తిచేసిన స్థానిక రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. కాగా.. ఆసియాలోనే పేరు గాంచిన ఆర్చ్ బ్రిడ్జిని 1997లో నిర్మించారు. అప్పటి అవసరాలకు అనుగుణంగా ట్రాక్ నిర్మాణం జరిగింది. తర్వాత రోజుల్లో రైల్వే ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. కానీ 28ఏళ్ల క్రితంవేసిన స్లీపర్లే ఉన్నాయి. ప్రస్తుతం ప్రతిరోజూ 86 రైళ్లు ఈ బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో పట్టాల కింద ఉండే స్లీపర్లు(సిమెంటు దిమ్మలు) పాడయ్యాయి. 338 స్లీపర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సేఫ్టీ పనుల్లో భాగంగా వీటితోపాటు ఈ బ్రిడ్జి మొత్తం నిడివి 2.73కిలోమీటర్లలో స్లీపర్లు మార్చాలని నిర్ణయించారు. దీనికి ప్రత్యేకంగా టీఆర్టీ యంత్రాన్ని వినియోగించారు. మొత్తం 4,856 స్లీపర్లను మార్పుచేశారు. సాధారణంగా మనుషులతో అయితే 10స్లీపర్లు వేయడానికి సుమారు 10రోజులు పడుతుంది. ఈ యంత్రం నిమిషానికి 9స్లీపర్లను వేసేస్తుంది. దీంతో అతి తక్కువ సమయంలో పనులు పూర్తిచే శారు. పాత స్లీపరు బరువు 280 కిలోలు కాగా ఇప్పుడు 350కిలోల బరువు కలిగిన స్లీపర్లు వేశారు. ఇవి 25-32 యాక్సిల్ లోడ్‌ని కూడా తట్టుకోగలవు. ఈ స్లీపర్లు వేసినచోట రైలు గరిష్ఠంగా గంటకు 160 కిలోమీటర్ల స్పీడుతో పరుగులు పెట్టవచ్చు. ప్రస్తుతం చాలాచోట్ల గంటకు 130 కిలోమీటర్ల వేగాన్ని అనుమతిస్తున్నా.. బ్రిడ్జి కావడంవల్ల దీనిపై గంటకు గరిష్ఠంగా 80 కిలోమీటర్ల స్పీడు వరకూ అనుమతించనున్నారు.

బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్

● తమకు అప్పగించాలని తల్లిదండ్రుల ఆగ్రహం



ఉపాధ్యాయుడు సుధీర్‌ను సస్పెండ్ చేసినట్టు ప్రకటించిన ఎంఈవోలు

కొత్తపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): తరగతి గదిలో పాఠాలు చెబుతూ బాలికలపట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని తమకు అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టిన సంఘటన కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కేఎస్ఈజెడ్ కాలనీ ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం జరిగింది. కేఎస్ఈజెడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నడికి సుధీర్ ఐదో తరగతి విద్యార్థినిలకు పాఠాలు చెబుతూ అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు సెల్‌ఫోన్‌లో అశ్లీల చిత్రాలు చూపిస్తూ వేధించేవాడు. అక్కడితో ఆగకుండా బాలికలు చెప్పుకోలేని విధంగా తాకడం వంటి వికృత చేష్టలు చేయడం వంటివి చేయడంతో బాలికలు వారి తల్లిదండ్రులతో చెప్పుకొని రోదించడంతో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఏవీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఆ ఉపాధ్యాయుడిని తక్షణం అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో ఆందోళన చేపట్టారు. పరిస్థితిని గమనించిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మండల విద్యాశాఖాధికారులు బుర్రా వేణుగోపాల్, పైడి రాజులకు విషయం తెలియజేశారు. ఇదే విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశా రు. దీంతో డీఈవో ఉపాధ్యాయుడు సుధీర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయుడిని సెస్పెండ్ చేసినట్లు ఎంఈవోలు ప్రకటించారు. ఉపాధ్యాయుడు సుధీర్‌ను తమకు అప్పగించాలని తల్లిదండ్రులు అధికారులను డిమాండ్ చేశారు. విద్యాశాఖాధికారులు వేణుగోపాల్, పైడి రాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తల్లిదండ్రులకు ఇటువంటి సంఘటనలు పునరావృతంకావని నచ్చచెప్పారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

● అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



అమలాపురం టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అమలాపురం శివారు కంసాల కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్న నరెళ్ల కవిత (31) శుక్రవారం మధ్యాహ్నం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె భర్త సునీల్ పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంలో జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. వీరికి ఒక పాప, బాబు ఉన్నారు. చిన్నారులు ఇద్దరూ పాఠశాలకు వెళ్లిన తరువాత కవిత ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. వారి కుటుంబానికి సన్నిహితుడైన దూనబోయిన పెద్దిబాబు తలుపులు పగులగొట్టి చూసేసరికి కవిత మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కవిత స్వగ్రామమైన అల్లవరం మండలం గూడాల కాగా ఆమె తండ్రి జట్టు కూలీగా పనిచేస్తున్న సమయం నుంచి పెద్దిబాబు ఆ కుటుంబానికి సన్నిహితుడిగా మెలుగుతున్నాడు. మృతురాలి భర్త సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ వీరబాబు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి శవ పంచనామా పూర్తిచేశారు. అనంతరం మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

360 కిలోల గంజాయి స్వాధీనం



పట్టుకున్న గంజాయిని మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు

గండేపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి జాతీయ రహదారి మీదుగా తరలిపోతున్న 360 కిలోల గంజాయిని గండేపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గండేపల్లి పోలీస్‌స్టేషన్‌వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జగ్గంపేట సీఐ వైఆర్కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యూవీ శివనాగబాబు వివరాలను వెల్లడిం చారు. కాకినాడజిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు వచ్చిన సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం గండేపల్లి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎన్టీ రాజాపురంవద్ద కంటైనర్‌లో గంజా యి తరలిస్తుండడాన్ని గుర్తించారు. 18 బస్తాల్లో 360 కిలోల గంజాయి, కంటైనర్, స్విఫ్ట్ కారు, హోండా మోటార్ సైకిల్, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని కేరళకు చెందిన సాబు చూతం పరంబిల్ దేవాస్సిను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, సొత్తు విలువ రూ.26,79,750 ఉంటుంది. గంజాయిని ఏజెన్సీ నుంచి కేరళకు తరలిస్తున్నారు. పరారీలో ఉన్న వ్యక్తుల కోసం ప్రత్యేక బృందాలను పంపించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన గండేపల్లి ఎస్ఐ యూవీ శివనాగబాబు, సిబ్బంది ఖాజా, గిరిబాబులను ఎస్పీ బిందుమాధవ్, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్కే శ్రీనివాస్ అభినందించారు.

తాగునీటి కాలుష్యంపై తిరుపతి ఐఐటీ బృందం తనిఖీ



తనిఖీలు చేస్తున్న తిరుపతి ఐఐటీ కళాశాల నుంచి వచ్చిన పర్యావరణ ఇంజనీర్లు

సామర్లకోట, ఫిబ్రవరి 7: (ఆంధ్రజ్యోతి): కా కినాడజిల్లా సామర్లకోట మున్సిపాల్టీ పట్టణ ప్ర జలకు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న తా గునీరు ఇటీవల కలుషితం అవుతుందన్న ప లువురి ఆరోపణల మేరకు తిరుపతికి చెందిన ఐఐటీ ప్రొఫెసర్ల బృందం శుక్రవారం సామర్లకోటకు చేరుకుని ఫిల్టర్‌వాటర్ స్కీంను, తా గునీటి సరఫరా విధానాలను పరిశీలించారు. మున్సిపల్ డీఈ శశిధర్, ఏఈ శ్రీనివాసు తదితర వాటర్‌వర్క్స్ సిబ్బంది వీరి వెంట ఉన్నారు. ఇప్పటికే తాడేపల్లిగూడెంనకు చెందిన నిట్ జా తీయ యూనివర్శిటీ ప్రొఫెసర్ల బృందం తనిఖీలు నిర్వహించి నీటి నమూనాలు విశ్లేషణ నిమి త్తం తమ వెంట తీసుకువెళ్లిన విషయం విధిత మే. తాజాగా శుక్రవారం మరో ప్రొఫెసర్ల బృం దం నీటి నమూనాలు సేకరించి విశ్లేషణ నిమి త్తం తమవెంట తీసుకువెళ్లారు. ఈ బృందంలో పర్యావరణ ఇంజనీర్లు డాక్టర్ నిప్ప ట్లపల్లి నర్సమ్మ, డాక్టర్ పుట్టంరెడ్డి శివసాయి, అవినాష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

తునిరూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రైలులో పయనిస్తూ వ్యక్తి మృతి చెందిన ఘటన తుని రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కాకినాడజిల్లా తుని రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.... లోకమాన్య తిలక్ సూపర్‌ఫాస్ట్ రైలు ముంబై నుంచి విశాఖపట్నం వెళుతుండగా రైలులో ప్రయాణిస్తున్న సుమారు 47ఏళ్ల వయస్సు గల వ్యక్తి అస్వస్థతకు గురవడంతో తుని రైల్వేస్టేషన్లో అత్యవసరంగా రైలు నిలిపారు. సంబంధిత వ్యక్తిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసిన రైల్వేపోలీసులు మృతుడి వివరాల కోసం ఆరా తీయగా మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లేనట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుడి చెయ్యిపై పువ్వు మొక్క పచ్చబొట్టు, చొక్కా నీలం రంగు, ట్రాక్ ధరించి ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు రైల్వే ఎస్ఐ తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడి మృతి



సత్యనారాయణ(ఫైల్)

జీజీహెచ్ (కాకినాడ), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్థానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అనంతరం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ రూరల్ మండలం, వెలమల తూరంగికి చెందిన మడ్డు వీర వెంకట సత్యనారాయణ (24)కు తల్లి అర్జునమ్మ, సోదరి ఉన్నారు. కాగా ఆయువకుడు అవివాహితుడు. అతను గత నాలుగేళ్లుగా కాకినాడ జీజీహెచ్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అయితే ఆ యువకుడు గత కొంతకాలంగా వన్‌సైడ్ లవ్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో అతని ప్రేమ విఫలం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైయ్యాడు. ఈ నేపథ్యంలో ఇటీవల అతను శీతలపానీయంలో గడ్డి మందు కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకుగురైన ఆ యువకుడుని కు టుంబీకులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఇంద్రపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెంకన్న ఆదాయం రూ.2.87లక్షలు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తు లతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్యకల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.2,87,285 వచ్చింది.

నిత్యాన్నదానానికి విరాళం

మామిడికుదురు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ స్వామి నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన కాదంబరి మల్లికార్జున్-సత్యభావన దంపతులు రూ.10వేలు విరాళంగా శుక్రవారం అందించారు. దాత కుటుంబాన్ని అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ వేదాశీర్వచనం అందించి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు.

కూటమి ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం





అంబాజీపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు, మామిడికుదురు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

అంబాజీపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఏపీ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు దువ్వారపు రామారావు పేర్కొన్నారు. అంబాజీపేట వాసవీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకుడు రామారావు, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలు మాట్లాడుతూ అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆర్థిక బాటలో తీసుకువచ్చేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కృషిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ మోకా ఆనందసాగర్, ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, దాసరి సత్యనారాయణ, షేక్ సుభాన్, గణపతి వీరరాఘవులు జల్లి బాలరాజు, దంతులూరి శ్రీనురాజు, దొమ్మేటి సాయికృష్ణ, మైపాల తాతాజీ, నాగాబత్తుల సుబ్బారావు, కొర్లపాటి గోపి, గుడాల ఫణి, దొమ్మేటి రామారావు, నేదునూరి కల్యాణ్, అరిగెల బలరామమూర్తి పాల్గొన్నారు.

రాజశేఖర్ విజయానికి కృషిచేయాలి

మామిడికుదురు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కోరారు. పాశర్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సభ జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు పి.గన్నవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, ఎమ్మెల్సీ దువ్వారపు సుబ్బారావు ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ టూమెన్ కమిటీ సభ్యుడు నామన రాంబాబు, టీడీపీ అబ్జర్వర్ షేక్ సుభాన్, దాసరి వీరవెంకటసత్యనారాయణ, నాయకులు కొమ్ముల కొండలరావు, సూదా బాబ్జి, వర్ధినేని బాబ్జి, చుట్టుగుళ్ల కిశోర్, ఉండ్రు రామారావు, భైరిశెట్టి రామకృష్ణ, లంకే శ్రీనివాస్, తులా శ్రీను, బొంతు భాస్కరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యతా ఓటు వేయించాలి

పి.గన్నవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని ఓటర్లను కూటమి కార్యకర్తలు అభ్యర్థించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు కోరారు. పి.గన్నవరం జనసేన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఏడునెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, దాసరి వీరవెంకటసత్యనారాయణ, మట్టపర్తి రామకృష్ణ, సంసాని పెద్దిరాజు, తోలేటి సత్తిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, తిక్కా సత్తిబాబు, వాసంశెట్టి కుమార్, కె.సత్యనారాయణరాజు, గుత్తుల రామకృష్ణ, యల్లమిల్లి చిట్టిబాబు పాల్గొన్నారు.

అంతర్వేదికి కోలాహలంగా గజమాల యాత్ర

అల్లవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మవర్మ స్వగ్రామం అల్లవరం మండలం ఓడలరేవు నుంచి భారీ గజమాల యాత్ర అంతర్వేది ఆలయం వరకు సాగింది. భారీ గజమాలతో పాటు కృష్ణమ్మవర్మ చిత్రపటాన్ని వందలాది మంది అగ్నికుల క్షత్రియులు వందలాది మోటారు సైకిళ్లు, కార్లలో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఓడలరేవు, కొమరగిరిపట్నం, ఎన్.రామేశ్వరం, గుండెపూడి, ఎస్.పల్లిపాలెం, రెబ్బనపల్లి, బోడసకుర్రు, గోడితిప్ప తదితర గ్రామాల నుంచి వందలాదిగా యువకులు భారీ గజమాలను తీసుకువెళ్లారు. కొపనాతి వెంకట్రాజు, పెమ్మాడి సాయిబాబు, తారాడి శివ, చింతా శ్రీనివాస్, కొల్లు వెంకట్, అంగాని రామారావు, కర్రి వెంకట్రారాజు, అంగాని ధనుంజయ తదితరులు అంతర్వేదికి తరలివెళ్లారు.

పి.గన్నవరం మీదుగా

పి.గన్నవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మకు వేసే గజమాలను అంతర్వేది దేవస్థానానికి తీసుకువెళ్లడానికి చేపట్టిన యాత్రకు పి.గన్నవరం నుంచి అధిక సంఖ్యలో అగ్నికుల క్షత్రియులు తరలి వెళ్లారు. ఈసందర్భంగా పి.గన్నవరం అక్విడెక్టు వద్ద ఉన్న కొపనాతి కృష్ణమ్మ, సంఘ నాయకుడు పెమ్మాడి సుబ్బరాజు విగ్రహాలకు నియోజకవర్గ అగ్నికుల క్షత్రియ సంఘ అధ్యక్షుడు శేరు శ్రీనుబాబు, సంఘ సభ్యులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పెమ్మాడి మారుతికృష్ణమోహన్, కొల్లు రాంబాబు, అర్థాని ఏడుకొండలు, మల్లాడి గోపి, లంకే చిరంజీవి, శేరు సత్యనారాయణ, పొన్నమండ రాముడు, కొపనాతి కనకరాజు, శేరు పోతురాజు, సంగాని నాగేశ్వరావు, కొల్లు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురులో కొపనాతి కృష్ణమ్మ గజమాలను ఊరేగిస్తున్న అగ్నికుల క్షత్రియులు

మామిడికుదురు మీదుగా

మామిడికుదురు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంతర్వేది ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ మెడలో అలంకరించే గజమాల యాత్ర శుక్రవారం అట్టహాసంగా జరిగింది. గజమాల యాత్ర ఆలయ నిర్మాత స్వగ్రామం ఓడలరేవు నుంచి బయలుదేరి పాశర్లపూడి, మామిడికుదురు, నగరం, జగ్గన్నపేట మీదుగా అందర్వేది చేరుకుంది. యువకులు కేరింతలు కొడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. యాత్రలో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమలాపురం రూరల్ సీఐ డి.ప్రశాంత్ కుమార్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

తాటిపాక మీదుగా

రాజోలు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింమవారి కల్యాణ మహోత్సవం సందర్భంగా అంతర్వేది ఆలయ నిర్మాత, కొపనాతి కృష్ణమ్మకు భారీ గజమాల వేసేందుకు శుక్రవారం 15వ అగ్నికుల క్షత్రియుల మహా గజమాల యాత్ర శుక్రవారం ఘనంగా జరిగింది. ఆయన స్వస్థలమైన అల్లవరం మండలం ఓడలరేవు నుంచి ప్రారంభమైన మహా గజమాల యాత్ర పేరూరు వై.జంక్షన్ మీదుగా పాశర్లపూడి వంతెన పైనుంచి మామిడికుదురు, రాజోలు మండలం తాటిపాకకు అధిక సంఖ్యలో కార్లు, మోటారు సైకిళ్లతో చేరుకుంది. తాటిపాక సెంటర్‌లో ఉన్న ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. తాటిపాక సెంటర్ నుంచి గజమాల యాత్ర రాజోలు, శివకోడు మీదుగా మలికిపురం మండలం లక్కవరం, మలికిపురం మీదుగా సఖినేటిపల్లి మండలం అంతర్వేదికి యాత్ర చేరుకుంది. యువకులు కేరింతలు కొడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంతర్వేది మహాగజమాల వ్యవస్థాపకుడు చింతా మహానాగరాజు, శంకరపు ఆదినారాయణ, ఇల్లింగి వెంకటరమణ, బర్రే ప్రసాద్, లంకే భీమరాజు, చింతా శ్రీనివాస్, శేరు శ్రీను, కొక్కిరిగడ్డ నరసింహమూర్తి, టీవీ రావు, కొల్లు సత్యనారాయణ, కర్రి వెంకట్రామరాజు, ఎం.త్రిమూర్తులు, అగ్నికుల క్షత్రియ సొసైటీ అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక రమాబాయి



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మాతా రమాబాయి అంబేడ్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. శుక్రవారం ముమ్మిడివరం పోలమ్మ చెరువుగట్టు జైబుద్ధ పార్కు ఆవరణలో కాకినాడ బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ సభ్యులు, లైఫ్‌లైన్ ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ భానుమతి ఆర్థిక సహాయంతో నిర్మించిన మాతా రమాబాయి విగ్రహాన్ని ఎమ్మెల్యే బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం స్వామిని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కన్వెన్షన్ హాలులో మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజనీ అధ్యక్షతన జరిగిన రమాబాయి జయంతి సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, వడ్డి నాగేశ్వరరావు, డాక్టర్ ఎంఎన్ మల్లీశ్వరి, జె.చిరంజీవి, చెల్లి అశోక్, కమిడి ప్రవీణ్‌కుమార్, దోనిపాటి ఆంజనేయులు, మట్టా వెంకట్రావు, పెనుమాల సుధీర్, కాశి బాబూజగ్జీవన్‌రావే, ఎంఏకే భీమారావు, దాసరి సత్యనారాయణ, ములపర్తి బాలకృష్ణ, పెయ్యల పరశురాముడు, దేవరపల్లి ఏడుకొండలు, ఇసుకపట్ల రఘుబాబు, మిమ్మిటి చిరంజీవి, జనిపల్లి సత్యనారాయణ, దొమ్మేటి రమణకుమార్, గొల్లపల్లి గోపి, రేవు తిరుపతిరావు, అయినవిల్లి వలీబాబా, నేరేడుమిల్లి అబ్బులు, కాశి వెంకటాచార్యా, యలమంచిలి బాలరాజు, కాశి మూర్తి, సకిలే సూర్యనారాయణ పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు పెచ్చెట్టి బాబు గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల టీడీపీ అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో ఆయన గొల్లవిల్లిలో దుకాణాలు, గృహాలకు వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. స్థానిక సీఎస్ఎం జూనియర్, ఒకేషనల్ కళాశాలలు, ఎంఎస్ఎస్ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులను కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎన్.కొత్తపల్లి హైస్కూల్లో ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మల్లాడి వెంకటరమణ, అరిగెల నరేష్, మద్దింశెట్టి చిట్టి, మద్దింశెట్టి గణేష్ పాల్గొన్నారు.

రావులమ్మ ఆలయ వార్షికోత్సవం



అంబాజీపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కె.పెదపూడి గ్రామదేవత శ్రీరావులమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ వద్ద ఏకాహం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈసందర్భంగా అమ్మవార్ని పలువురు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు.

భీమేశ్వరాలయంలో జిల్లా జడ్జి పూజలు

ద్రాక్షారామ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని శుక్రవారం జిల్లా అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సందర్శించారు. భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆయన వేదాశీర్వచనం పొందారు.

అల్లవరం ఆసుపత్రిలో గుండెపోటు వైద్యానికి ఇంజక్షన్

డాక్టర్ మెట్ల లక్ష్మణరావు, డాక్టర్ పృథ్విరాజ్

అల్లవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అల్లవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటు వచ్చిన వారికి ఉచితంగా రూ.45వేల ఇంజక్షన్లు చేస్తున్నామని డాక్టర్ మెట్ల లక్ష్మణరావు, డాక్టర్ పృథ్విరాజ్ తెలిపారు. గుండెపోటు వచ్చిన వారికి సకాలంలో సత్వర వైద్యం చేస్తే ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. సీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ సరోజ ఆధ్వర్యంలో గోడిలంక, బెండమూర్లంక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుండెపోటు వస్తే ఊపిరి తీసుకోవడం కష్టమని, ప్రాణాన్ని నిలబెట్టే ఇంజక్షన్‌చేస్తే మేలుజరుగుతుందన్నారు.

చెల్లూరులో గ్రోమోర్ సంబరాలు



విజేతకు ట్రాక్టర్‌ను అందజేస్తున్న బిజినెస్ హెడ్ కేఎస్ఆర్ చక్రవర్తి, జోనల్ మేనేజర్ కె.కృష్ణ, ఎస్ఎస్‌పీఅండ్ ఆర్గానిక్స్ బిజినెస్ మేనేజర్లు మాధవన్, సందీప్ తదితరులు

రైతులకు ట్రాక్టర్లు, బుల్లెట్‌ల పంపిణీ

విజయవాడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండల పరిధిలోని చెల్లూరులో గురువారం ఆగ్రో-కెమికల్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సమక్షంలో గ్రోమోరు రైతుసంబరాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజనల్ బిజినెస్ హెడ్ కె.ఎస్.ఆర్‌చక్రవర్తి, జోనల్ మేనేజర్ కె.కృష్ణ, ఎస్ఎస్‌పీఅండ్ ఆర్గానిక్స్ బిజినెస్ మేనేజర్లు మాధవన్, సందీప్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కేఎస్ఆర్ చక్రవర్తి మాట్లాడుతూ గ్రోమోర్ రైతు సంబరాలు, కోరమాండల్ నిర్వహించే కార్యక్రమంలో రైతులతో కనెక్ట్ అవ్వడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల పట్ల వారి అంకిత భావాన్ని ప్రశంసించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తూర్పు గోదావరిలోని పలు ప్రాంతాల నుంచి విజేతలను లక్కీ డ్రా ఆధారంగా ఎంపిక చేసి బహుమతులను అందజేశామన్నారు. అనంతరం విజేతలకు ట్రాక్టర్, రెండు బుల్లెట్ మోటారు సైకిళ్లను పంపిణీ చేశారు.

సీతారామాలయంలో సప్తాహ మహోత్సవం



అల్లవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అల్లవరం సీతారామాలయంలో వార్షిక మహోత్సవంలో భాగంగా వివిధ భజనా మండళ్లతో సప్తాహ భజనలు, పూజలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ భజన మండళ్లకు చెందిన వివిధ భజన సమాజాల ఆధ్వర్యంలో 168 గంటల పాటు నిర్విరామంగా భజనలు నిర్వహిస్తామని, సోమవారంతో ఈభజనలు ముగుస్తాయని ఆలయ కమిటీ తెలిపింది.

ప్రాథమిక విద్యలో ఎస్ఆర్ఎం నూతన అధ్యాయం

కాట్రేనికోన, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక విద్యలో ఎస్ఆర్ఎం మేళా ఒక నూతన అధ్యాయంగా డీఈవో షేక్ సలీంబాషా పేర్కొన్నారు. చెయ్యేరు శ్రీశ్రీనివాసా ఇంజనీరింగు కళాశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ తొమ్మిదవ బ్యాచ్ శిక్షణా శిబిరంలో శుక్రవారం స్కూల్ రెడీనెస్ మేళాను ఆయన ప్రారంభించారు.మేళా ద్వారా విద్యార్థికి ప్రాథమిక పాఠశాలలో ఏది అందించనున్నామో ముందుగానే తెలియజేసినట్లవుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులను చేర్పించే ప్రక్రియనుడెమో కార్యక్రమం ద్వారా నిర్వహించారు. ప్రాథమిక విద్యలో ఎఫ్ఎల్ఎన్ గణనీయమైన మార్పులను తీసుకురానున్నట్టు ట్రైనింగ్ కోర్సు కోఆర్డినేటర్ పి.రాంబాబు, ఏపీవో ఎంఏకే భీమారావు, ఎంఈవోలు ఆర్.ఉదయభాస్కరరావు, వైవీవీ సత్యనారాయణ అన్నారు. డైట్‌లెక్చరర్ కె.కళావతి, ప్రథమ్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ జీవన్, కేఆర్పీలు ఎ.చంద్రసూర్యం, ఎ.కొండలరావు, సమగ్ర శిక్ష ఏఎస్‌వో నారాయణరావు, డీఆర్పీలు పాల్గొన్నారు.



వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంగరలో ఉన్న వైభవ వెంకటేశ్వరస్వామి (వెంకన్న) దశమ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు కె.బాలబాలాజి ఆచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ మూర్తులకు తిరుమంజనసేవ, విశేష పుష్పార్చన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షాసూత్రధారణ, రుత్విక్ వరుణ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హోమాలు, బలిహరణ తదితర కార్యక్రమాలను జరిపారు. శనివారం స్వామివారి కల్యాణోత్సవాన్ని జరిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు


సామూహిక సరస్వతీ పూజ



బండారులంక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల సామూహిక సరస్వతీపూజ

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీశ్రీనివాసా బాలమిత్రసంఘం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులతో శుక్రవారం సామూహిక సరస్వతీదేవి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థి జాన గణేష్ విద్యార్థినులకు సరస్వతీదేవి ప్రతిమలను అందించగా 1997-98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు లడ్డూలు, చింతా వరలక్ష్మి పెన్నులు పంపిణీ చేశారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన సరస్వతీ పూజలో సర్పంచ్ పెనుమాల సునీత, పీఎంసీ వైస్‌చైర్మన్ కూర్మా వీరవేణి, ఉప్పుగంటి భాస్కరరావు, చందన శంకరరావు, అక్కిశెట్టి శ్రీను, బాలమిత్రసంఘం ప్రతినిధులు అంకం పెదరాజు, లక్కింశెట్టి ఫణిరాజు, బిళ్ల విశ్వేశ్వరరావు, అంకం శ్రీను, హెచ్ఎం ఎస్.లక్ష్మీ వెంకటబాల, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరాజశ్యామల మహాయాగం



అమలాపురం టౌన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): శ్యామలా నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం అమలాపురం శ్రీకామాక్షీ పీఠంలో శ్రీరాజశ్యామల మహాయాగం నిర్వహించారు. లోకకల్యాణార్థం, విశ్వశాంతిని కోరుతూ పీఠాధిపతి కామేశమహర్షి ఆధ్వర్యంలో యాగం నిర్వహించారు. పీఠం ఉత్తరాధికారి విమనస రాఖీప్రేమ్ బృందంతో పాటు గోవిందవర్జుల నాగభాస్కరశర్మ యాజ్ఞికంలో శ్రీరాజశ్యామల మహాయాగం జరిపించారు. మహాపూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణచేశారు.

శ్రీరాజశ్యామల అమ్మవారికి కూష్మాండ బలి

అమలాపురంటౌన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): శ్యామల నవరాత్రులను పురస్కరించుకుని అమ్మవారిఅవతరణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం అమలాపురం విద్యుత్‌నగర్‌లోని శ్రీఆదిశేషా నిలయంలో కూష్మాండ బలి నిర్వహించారు. శ్రీగౌతమమహర్షి అక్షయపాత్ర వ్యవస్థాపకులు పోతురాజు రామకృష్ణ-నాగకనకదుర్గ దంపతుల ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులు అమ్మవారికి కూష్మాండ బలి సమర్పించారు. అక్షయపాత్రప్రతినిధులు చాగంటి ప్రసాద్, గొవ్వాల అచ్యుతరామయ్య, సలాది జయరామ్, విశ్రాంతబ్యాంకుమేనేజర్ బళ్ల స్వామివివేకానంద-మాచరమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంబాజీపేట మండలం కె.పెదపూడి గ్రామానికి చెందిన బేబి సీతామహాలక్ష్మి ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మహాలక్ష్మి తల్లి బళ్ల చంద్రావతి అమలాపురం విద్యానిధి విద్యా సంస్థల్లో ఆయాగా పనిచేస్తుంది. ఆమె కుటుంబానికి అండగా నిలవాలని తలంచిన విద్యార్థులు, సిబ్బంది, యాజమాన్యం రూ.30వేలు ఆర్థికసాయాన్ని శుక్రవారం చంద్రావతికి అందజేశారు. విద్యార్థుల సంకల్పాన్ని విద్యాసంస్థల చైర్మన్ ఆకుల బాపన్ననాయుడు అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ.శ్యామలా మహాలక్ష్మి, ప్రిన్సిపాల్స్ బి.సుబ్బారాయుడు, బి.సుధీర్‌బాబు, టి.నాగమాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాండురంగస్వామి విగ్రహ ప్రతిష్ఠ



శ్రీరుక్మాంబ సమేత పాండురంగస్వామి ఆలయంలో ప్రతిష్ఠిస్తున్న విగ్రహాలు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ ఈశ్వరమ్మవారి కనకదుర్గమ్మ ఆలయం వెనుక నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ రుక్మాంబ సమేత పాండురంగస్వామి పంచాయాతన సంపూర్ణ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. వేదపండితులు సుదర్శనం వెంకటజనార్ధనాచార్యుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శుక్రవారం ఉదయం 11.26గంటలకు విళ్ల ఈశ్వరరావు-మాధవి, విళ్ల గణేష్-శ్రీసౌజన్య దంపతులతో శ్రీరుక్మాంబ సమేత పాండురంగస్వామి విగ్రహాలకు, ఉప ఆలయాల్లో కాశీవిశ్వేశ్వరస్వామి-అన్నపూర్ణాదేవి, ఉషాదేవిసమేత సూర్యనారాయణస్వామి, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీనారాయణస్వామి, శ్రీప్రసన్నాంజనేయస్వామి విగ్రహాలకు యాజమాన్య దంపతులు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, చోడపనీడి బాలకృష్ణ, యేడిద శ్రీరామచంద్రమూర్తి, కొమ్మిరెడ్డి రాంబాబు, పెన్మెత్స సురేష్‌వర్మ, మట్టపర్తి శ్రీనివాసరావు, నరహరిశెట్టి రామ్‌వినీల్, రవలశెట్టి రామసుబ్బారావు దంపతులతో వైభవోపేతంగా ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. భారీ బాణసంచా కాల్పులు డప్పు వాయిద్యాల మధ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం త్రివణ స్నానం, పూర్ణాహుతి, రత్నన్యాసం నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం గోదృష్టి, తలావాహన, శాంతి కల్యాణం నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు.

రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

అంతర్వేది, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): శనివారం మధ్యాహ్నం జరిగే అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అమలాపురం ఆర్డీవో కె.మాధవి తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదాన సత్రాలు అందుబాటు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, డీసీ డీఎల్వీ రమేష్‌బాబు, ఆలయ చైర్మన్, ఫ్యామిలీమెంబర్ ఫౌండర్ రాజా కలిదిండి కుమారరామగోపాలరాజాబహుదూర్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పునఃప్రతిష్ఠ పూజలు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ క్రాపచింతలపూడిలో ఉమావల్లభేశ్వరస్వామి ఆలయంలో శివాలయపునఃప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా శనివారం ప్రతిష్ఠించనున్న విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి శివాచార్య ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ డాక్టర్ నేమాని జగన్మోహన్-సబిత దంపతులతో పాటు 21మంది యాజమాన్య దంపతులతో శుక్రవారం యాగశాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధాన్యాదివాసాంగా బింబోద్వాసన, విఘ్నేశ్వర పూజ, సోమకుంభాది ఆవాహన, పునఃపూజలు, క్షీరాభిషేకం, ప్రధాన దేవతాంగ హోమాలు, పంచశయ్యాదివాసం, హోమకుండములో ఆవరణ హోమం,మూర్తిహోమం, వాస్తుహోమం వంటి పూజలు నిర్వహించారు.

పీఎం కిసాన్ జమ కావాలంటే ఈకేవైసీ చేయాలి

అయినవిల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): 19వ విడత పీఎం కిసాన్ నగదు బదిలీ రైతుల ఖాతాల్లో జమ కావాలంటే కచ్చితంగా ఈకేవైసీ రైతు బ్యాంక్ అకౌంట్‌కు ఎన్పీసీఐ లింక్ అయి ఉండాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. మండలంలో ఈకేవైసీ, ఎన్పీసీఐ లింక్ అవ్వని రైతులు చాలా మంది ఉన్నారని, వారి జాబితా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని రైతు సేవా కేంద్రంలో రైతు పేరు చెక్ చేసుకుని పేరు ఉంటే దగ్గరలో ఉన్న సీఎస్‌సీ సెంటర్‌కు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. రైతులకు సందేహాలు ఉంటే మీ గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

కాట్రేనికోన, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పల్లంకుర్రు పంచాయతీ చీకురుమెల్లివారిపేట, జైభీమ్‌నగర్, మొక్కలతిప్ప, సాపేవారిపేట, కామరాజుచెరువు, బొంతువారిపేటల్లో శుక్రవారం టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వెంట్రు సుధీర్ పర్యవేక్షణలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇసుకపట్ల రాంబాబు, సాపే రూప, ఇసుకపట్ల గోవింద్, వరసాల రాంప్రకాష్, చీకురుమెల్లి రాజశేఖర్, వాకపల్లి అప్పారావు, ఇసుకపట్ల జయంతిరావు పాల్గొన్నారు.

గుత్తెనదీవిలో ప్రచారం

ఐ.పోలవరం, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ కూటమి నాయకులు కోరారు. శుక్రవారం గుత్తెనదీవి, జి.మూలపొలం, జి.వేమవరం గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి స్థానికుడైన రాజశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. చోడిశెట్టి బ్రహ్మానందం, మింగి కృష్ణ, ఇందుగుల కేదయ్య, గంగుల శేషారావు, చిక్కాల శ్రీను, సాధనాల శ్రీను, తోటకూర సూరపరాజు, శిరంగు సుధీర్, ఉండ్రు గంగాధర్, కాగిత బాలయోగి, మెల్లం సింహాచలం, మెల్లం పండు, పి.చినవెంకట్రావు పాల్గొన్నారు.

వాహనకారులకు వస్త్రాల పంపిణీ

అంతర్వేది, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): నల్లా విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు అధినేత నల్లా సత్యకృష్ణకిరణ్‌ప్రసాద్ సౌజన్యంతో వాహనాకారులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కల్యాణోత్సవాల్లో భాగంగా వాహన సేవ చేసుకునే వాహనకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఆర్ఎంపీ వైద్యులు తాడి మోహన్ కిలో ముత్యాల తలంబ్రాలను స్వామి వారి కల్యాణోత్సవానికి అందజేశారు.

యానాం నీటి ఎద్దడిపై కలెక్టర్‌తో భేటీ



యానాం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గంలో ప్రజలకు తాగు, రైతులకు సాగునీటి ఎద్దడిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌తో యానాం పరిపాలనాధికారి మునిస్వామి భేటీ అయ్యారు. శుక్రవారం యానాం ప్రజాపనుల శాఖ అధికారులతో కలిసి కలెక్టర్‌ను కలిశారు. యానాంలో నీటి ఎద్దడి అంశాలను వివరించారు. ప్రస్తుతం త్రాగుతో పాటు సాగు నీటి ఎద్దడి అధికంగా ఉందని, కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకులంగా స్పందించారని ఆర్ఏ మునిస్వామి తెలిపారు.

కామరాజుపేటకు తీరనున్న తాగునీటి ఇక్కట్లు

ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేట వాసులకు తాగునీటి ఇక్కట్లు తీరనున్నాయి. గతంలో ఇక్కడ వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు ఉన్నప్పటికీ అందరికీ తాగునీరు అందడంలేదు. ఎత్తు ప్రదేశంలో వాటర్‌ట్యాంకు ఉండటం వల్ల నీరు తగిన పరిమాణంలో ఎక్కకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆదేశాలతో జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంకు సమీపంలోనే సంపు నిర్మాణానికి నిధులు కేటాయించారు. నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కడిమి చిన్నవరాజు శుక్రవారం పరిశీలించారు. త్వరగా నిర్మాణం పూర్తిచెయ్యాలని సూచించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్

యానాం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): స్థానిక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడో రోజు విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక కురసాంపేట, అయ్యన్ననగర్‌లో పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు నరేష్, శ్రీనివాస్, ముత్యాలు పర్యవేక్షించారు.





వాడపల్లి ఆలయంలో జరిగిన అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

వెంకన్న ఒకరోజు ఆదాయం రూ.2.87లక్షలు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శుక్ర వారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్త లతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనం తరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.2,87,285 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

నేడు జనార్దనస్వామి రథోత్సవం

మండపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండపేటలో ఉన్న జనార్దనస్వామి వారికి శనివారం జరిగే రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం స్వామివారి గరుడ వాహ నసేవను నిర్వహించారు. శనివారం మధ్యా హ్నం జరిగే రథోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్య నిర్వాహక అధికారి కామేశ్వరరావు తెలిపారు. రథం గుడి సెంటర్ నుంచి ప్రారంభమయ్యే ఊరేగింపు కలువపువ్వు సెంటరు వరకు సాగుతుంది. ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు. నాలుగు వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతియేటా ధనుర్మాసం, మాఘమాసం పూజ లను వైభవంగా నిర్వహిస్తారు. ఆలయంలో ఉత్సవమూర్తి దెబ్బతినటంతో పట్టణానికి చెం దిన ముత్తారెడ్డి వెంకట్రావు దంపతులు శుక్ర వారం పంచలోహ విగ్రహాన్ని అందించారు. కోయంబత్తూర్ నుంచి తీసుకువచ్చిన విగ్రహా నికి సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు, హోమం అనంతరం ఆలయ అర్చకులు ఖండవిల్లి గోపాల కృష్ణామాచార్యులు, పవన్, భార్గవ్, టీడీడీ వేద పండితులు శ్రీనివాస అవదాని పూజల అనంతరం ఆలయానికి అందించారు. శుక్రవారం సాయంత్రం స్వామివారి గరుడోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.



గరుడ వాహనంలో ఊరేగుతున్న జనార్దనస్వామి

వైభవంగా నవ జనార్దన కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఆలమూరు, ఫిబ్రవరి 7(ఆంధ్ర జ్యోతి): ఆలమూరు లో నున్న నవ జనార్దనస్వామి కల్యాణాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా జరిపారు. కల్యాణం సందర్భంగా ఉదయం స్వామి వారికి అర్చన, అమ్మవార్లకు కుంకుమపూజ, అర్జిత సే వలను ఆలయ అర్చకులు అం గర రంగాచార్యులు, అంగర భగవాన్‌తో పాటు పలువురు పండితులు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పెళ్లి కుమారుడిగా గరుడ వా హనంపై సన్నాయి మేళాలు, బాణసంచా కాల్పులతో ఊరేగించారు. శ్రీదేవి భూదేవిలతో పాటు జనార్దనస్వామివార్లను కల్యాణ వేది కపై ఉంచి వేదపండితుల మంత్రాల మధ్య కల్యాణాన్ని జరిపించారు. ఆయా ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంఎస్ఆర్ కృష్ణ, జెఏ పవన్ పర్యవేక్షించారు. కార్యక్ర మంలో నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీఆర్ఏ మృతికి పలువురు సంతాపం

కె.గంగవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊడిమూడి గ్రామ వీఆర్ఏ దువ్వా ప్రకాశం శుక్రవారం మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. తహశీల్దార్ బండి మృత్యుంజయరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీరామ్‌ప్రసాద్, మురళీ, ఆర్ఐ వెంకట్రావు తదితరులు సంతాపం తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించాలి

ద్రాక్షారామ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ కోరారు. వారు పలు ప్రదేశాల్లో పనిచేస్తుంటారని వారంతా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు.



లంకల్లోని మట్టిని తవ్వేసిన మట్టిమాఫియా



ఎక్స్‌కవేటర్‌తో మట్టినితవ్వి లారీల్లో తరలిస్తున్న దృశ్యం

మందపల్లిలో రెచ్చిపోతున్న మట్టిమాఫియా

• చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీస్ శాఖలు • ట్రిప్పుకు 2వేలు కడితే తామే అన్నీ చూసుకుంటామని భరోసా

కొత్తపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కొత్త పేట మండలం మందపల్లి లంక భూముల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ప్రతిరోజూ వందలాది లారీలతో అడ్డు, అదుపు లేకుండా లంకలను గుల్ల చేస్తున్నారు. ఇంతలా మట్టి మాఫియా రెచ్చిపోతున్నా రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపో వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రిప్పుకు రూ.2వేలు కప్పం కడితే అన్నీ తామే చూసుకుంటామని వారు అంటున్నారని స్థానిక రైతులు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్త పేట, కపిలేశ్వరపురం మండలాలను ఆనుకుని ఉన్న లంక గ్రామాలైన మందపల్లి, కేదార్లంక, వీధివారిలంక, నారాయణలంక, వానపల్లి లంక గ్రామాలు రెండు మండలాలకు సరిహద్దు లంక గ్రామాలుగా ఉంది. దీంతో రెండు నియోజకవ ర్గాల అధికార పార్టీ నేతల మధ్య ఏర్పడిన సయోధ్యతో మట్టిమాఫియా రెచ్చిపోతోందన్న ఆరోపణలున్నాయి.

ఏటిగట్లు, నదీగర్భాలను వదల్లేదు

ఇంతకు ముందు లంక రైతులను ఒప్పించి కొంత సొమ్ము చెల్లించి వారి భూముల్లో మట్టిని తవ్వుకునేవారు. ఇటీవల అధికారాన్ని అడ్డం పె ట్టుకుని ఏటిగట్లు చెంతన, నదీగర్భాలను సైతం వదలకుండా గుల్ల చేస్తున్నారని లంక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో సైతం అక్రమ తవ్వకాలతో కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నా ఆయా శాఖల అధికారులు పట్టించు కోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా మట్టి అక్రమ తవ్వకాలను ఆపక పోతే నదీపాతంలోకి లంక గ్రామాలు కలిసి పోయే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

అధికార పార్టీ కనుసన్నల్లో జరుగుతున్న వ్యవహారం కాబట్టి అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానిక రైతులు ఆరోపి స్తున్నారు. అధికార పార్టీ నేతల అండ చూసు కునే మట్టిమాఫియా రెచ్చిపోతోందని పలువురు రైతులు ఆరోపణలు గుప్పిస్తున్నారు.



అంగరలో ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవ నిర్వహించిన దృశ్యం

వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంగరలో ఉన్న వైభవ వెంకటేశ్వరస్వామి (వెంకన్న) దశమ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు కె. బాలబాలాజి ఆచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ మూర్తులకు తిరుమంజనసేవ, విశేష పుష్పా ర్చన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షాసూత్రధారణ, రుత్విక్ వరుణ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హోమా లు, బలిహరణ తదితర కార్యక్రమాలను జరి పారు. శనివారం స్వామివారి కల్యాణోత్సవా న్ని జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెల్లూరులో గ్రోమోర్ సంబరాలు

విజయవాడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండల పరిధిలోని చెల్లూరులో గురువారం ఆగ్రో-కెమి కల్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సమక్షంలో గ్రోమోరు రైతు సంబరాలు ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా రీజనల్ బిజినెస్ హెడ్ కె.ఎస్.ఆర్ చక్రవర్తి, జోనల్ మేనేజర్ కె.కృష్ణ, ఎస్ఎస్‌పి అండ్ ఆర్గానిక్స్ బిజినెస్ మేనేజర్లు మాధవన్, సందీ ప్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కెయస్ఆర్ చక్రవర్తి మాట్లాడుతూ గ్రోమోర్ రైతు సంబరా లు, కోరమాండల్ నిర్వహించే కార్యక్రమంలో రైతులతో కనెక్ట్ అవ్వడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల పట్ల వారి అంకిత భావాన్ని ప్రశంసిం చడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తూర్పు గోదావరిలోని పలు ప్రాంతాల నుంచి విజేత లను లక్కీ డ్రాలో ఎంపిక చేసి బహు మతులను అందజేశామన్నారు. అనంతరం విజేతలకు ట్రాక్టర్, రెండు బుల్లెట్ మోటారు సైకిళ్లను పంపిణీ చేశారు.

రైతులకు ట్రాక్టర్లు, బుల్లెట్‌ల పంపిణీ



విజేతకు ట్రాక్టర్‌ను అందిస్తున్న బిజినెస్ హెడ్ చక్రవర్తి, జోనల్ మేనేజర్ కృష్ణ, ఎస్ఎస్‌పి అండ్ ఆర్గానిక్స్ బిజినెస్ మేనేజర్లు మాధవన్, సందీప్ తదితరులు



వద్దిపర్రు సోమేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు

ఘనంగా సోమేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ

ఆత్రేయపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వద్దిపర్రు గ్రామంలో సోమేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. రూ.18లక్షలతో దాత వాకలపూడి రంగ రాయప్రసాద్, సులోచనరాణి దంపతులచే వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మూడు రోజులపాటు ప్రతిష్ఠాపన పూజలు చేశారు. శుక్రవారం పునఃబింబా, యంత్ర ప్రతి ష్ఠాపనను ఉదయం 11.32 గంటలకు వైభ వంగా జరిపారు. పూర్ణాహుతిలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణ దాతను ఆయన అభినం దించి సత్కరించారు. వేలాది భక్తులకు అన్నస మారాధ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, టీఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, సర్పంచ్ జుజ్జువరపు శ్యామల, బలుసు వేణుగోపాల్, వాకలపూడి సూరిబాబు, తోట రజని, వి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డీ వార్మింగ్ డేపై సిబ్బందికి శిక్షణ



అంగరలో ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తున్న వైద్యాధికారి రత్నకుమారి

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : అంగర పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ రత్నకు మారి ఆధ్వర్యంలో శుక్రవారం డీవార్మింగ్ డేను పురస్కరించుకుని క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ, అవగాహనతో పాటు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో జె.మల్లి ఖార్జునుడు, హెచ్‌ఈ బి.రామారావు, హెచ్‌వీ టి.మేరీమణి, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ)(ఆంధ్రజ్యోతి): ఈనెల 10న జాతీయ డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలని సబ్ డివిజినల్ మెడి కల్ అధికారి డాక్టర్ ఎన్.ప్రశాంతి కోరారు. శని వారం రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశా లలో మండలంలో పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు, వైద్య సిబ్బందితో అవగా హన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డీ వార్మింగ్ డే పోస్టర్‌ను డాక్టర్ ప్రశాంతి ఆవిష్క రించారు. ఈనెల 10న అన్ని పాఠశాలలు, కళా శాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 ఏళ్ల వయసు గల బాలబాలికలకు ఆల్బెండ జోల్ మాత్రలు భోజనం అనంతరం మింగించా లని కోరారు. వైద్యాధికారి లక్ష్మీ ప్రసన్న మాట్లా డుతూ డీ వార్మింగ్ మాత్రలు వాడితే నులిపు రుగులు నిర్మూలించ వచ్చని తద్వారా రక్త హీనత నివారించవచ్చన్నారు. 10న మాత్రలు పొందలేని పిల్లలకు 17న మాప్‌అప్ రోజుగా పి ల్లలతో మాత్రలు మింగించాలని కోరారు. డివి జినల్ సూపర్‌వైజర్ జి.కమల్ శేషు మాట్లా డుతూ రామచంద్రపురం మండల పరిధిలో 91 అంగన్‌వాడీ కేంద్రాలు, 102 పాఠశాలల్లో 12 టెక్నికల్, నాన్‌టెక్నికల్ కళాశాలల్లో 23265 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వే స్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు టి.వీర రాఘవరెడ్డి, వి.నాగేశ్వరి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



అన్నదాన వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాస్

రావులపాలెం/ఆత్రేయపురం ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఊబలంక వద్ద నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన వాహనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జన సేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ ప్రారంభించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి కాలినడక వెళ్లే భక్తులకు ఉచిత అన్నదానం సదుపాయాన్ని సేవా సంస్థ నిర్వహిస్తున్నది. ఈ సంస్థ సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. భవిష్యత్‌లో ఈ సంస్థ భక్తు లకు మరిన్ని సేవలను అందించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో టీడీపీ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తాడి మోహనరెడ్డి, గుత్తుల రాంబాబు, తోట స్వామి, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.





రామచంద్రపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి సుభాష్. పక్క చిత్రంలో రావులపాలెం వెదిరేశ్వరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ గణేష్‌కుమార్

మంత్రి సుభాష్ ఎన్నికల ప్రచారం

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27న జరగనున్న గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మంత్రి సుభాష్ పట్టణంలోని వీఎస్ఎం కళాశాల, మండలంలో అన్నాయిపేట, తోటపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత వీఎస్ఎం కళాశాలలో అధ్యాపకులు, పీజీ విద్యార్థులను పేరాబత్తులకు మొదటి ప్రా ధాన్యత ఓటు వేయవలసిందిగా కోరారు. అనంతరం రామచంద్రపురం మండలం అన్నాయిపేట, తోటపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జరిపారు. పట్టణంలోని గుబ్బల వారి పేటలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్ర మంలో ఎన్నికల నియోజకవర్గ పరిశీలకుడు కాకినాడ రామారావు, టీడీపీ సీనియర్ నాయ కులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని నియోజకవర్గ పరిశీలకులు పోలవర్తి వెంకటగ ణేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వానపల్లిలో ఆయన పర్యటించారు. వానపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలుసుకుని కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, పి.స త్యానందం, వై.జగన్మోహన్, నూకల వెంకటేశ్వర రావు, పల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలి పించాలని పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. వెదిరేశ్వరం జడ్పీ పాఠశాలలో ప్రచారం జరిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు స త్యానందరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ వీవీ గణేష్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, జి.పట్టాభిరామారావు, పి.సత్యా నందం, ఎస్. రామకృష్ణంరాజు, తోట స్వామి, కె.సాగర్, ఎం.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో డ్రైన్‌లపై ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

వేగంగా సీసీ డ్రైన్‌పై కవర్ స్లాబ్స్

కె.గంగవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పామర్రులో మెయిన్ రోడ్డులో సీసీ డ్రైన్‌పై కవర్ స్లాబ్స్ ఏర్పాటు వేగంగా సాగుతోంది. సీసీ డ్రైన్ నిర్మించి సుమారు 7 ఏళ్ల అయ్యింది. డ్రైన్‌లలో చెత్తా చెదారం వేయడంతో పూర్తిగా మూసుకుపోయాయి. దీనికి తోడు స్థానికులు డ్రైన్‌పై శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. దీంతో డ్రైన్‌లో పూడికతీతకు చర్యలు తీసుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో డ్రైన్‌లు పూర్తిగా మూసుకుపోయాయి. ఈ పరిస్థితుల్లో పూడికతీత ఇబ్బందిగా మారింది. కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. పంచాయతీ లోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి పనులు ప్రారంభించారు. ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న సీసీ డ్రైన్‌లపై ఆక్రమణలు తొలగించారు. కవర్ స్లాబ్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి పూడికతీత పనులు చేపడ తామని, ఆక్రమణలకు పాల్పడితే మళ్లీ తొలగి స్తామని డ్రైన్‌కు ఇరువైపులా ఉన్న గృహాల వారికి తెలిపారు. ప్రస్తుతం సీసీ డ్రైన్లపై కవర్ స్లాబ్స్ ఏర్పాటు వేగంగా జరుగుతోంది. ఇవి ఏర్పాటు చేసిన తరువాత రోడ్డు అందంగా కనిపిస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మండపేట-ద్వారపూడి రోడ్డులో తాటి ముంజులు విక్రయిస్తున్న వ్యాపారి

తాటిముంజులు వచ్చేశాయి

మండపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) వేసవి రాకముందే తాటిముంజులు బజారు లోకి వచ్చేశాయి. సాధారణంగా మార్చి నెల తర్వాత వచ్చే తాటి ముంజులు ఫిబ్రవరిలోనే అమ్మకానికి వచ్చేశాయి. కేశవరం, ద్వారపూడి లో ఇవి లభ్యమవుతున్నాయి. మెట్ట ప్రాంతా నికి చెందిన పలువురు వ్యాపారులు అక్కడి నుంచి తీసుకువచ్చి మండపేట-ద్వారపూడి రోడ్డులో పలుచోట్ల విక్రయిస్తున్నారు. వేసవి రాకుండానే తాటి ముంజులు రావడం ఏమిటని వ్యాపారిని ప్రశ్నించగా పునాస ముంజులు ముందే వస్తాయంటూ బదు లిచ్చారు. డజను ముంజులు రూ.60 వరకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. వీటిని కొనుగోలు చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నా రని ఆయన తెలిపారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష చామంతి పూజ జరిపిన దృశ్యం

వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష చామంతి పూజ

ఆత్రేయపురం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం లక్షచామంతి పూజను ఘనంగా చేశారు. ఈ పూజల్లో గమిడి పెద్దరె డ్డియ్య, సుబ్బలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ పాతపాటి వెంకటసత్యనారా యణరాజు వీటి ఏర్పాట్లు నిర్వహించారు.



వెండి కవచం అలంకరణలో జనార్దనస్వామి

ఘనంగా జనార్దనస్వామి కల్యాణం

రాయవరం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వెదురుపాక జనార్దనస్వామి కల్యాణాన్ని శుక్ర వారం రాత్రి ఘనంగా జరిపారు. మాఘ మాసం దశమిని పురస్కరించుకుని స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు అంగర సూర్యనారాయణా చార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మధుపర్క సమర్పణ, కంకణధారణ, రక్షాబంధనం, మాంగల్యపూజ తదితర పూజల అనంతరం స్వామి అమ్మ వార్ల కల్యాణం చేశారు. వెదురుపాక తదితర గ్రామాల భక్తులు కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో అంగర జానార్దనాచార్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లాట్ కేటాయించరూ..

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): తనకు టిడ్కో గృహ సము దాయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లాటు కేటాయిం చాలని దివ్యాంగుడు చాపల సత్తిపండు శుక్ర వారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో కొత్తూరు టిడ్కో గృహ సముదాయం ఎస్7లో పై అంతస్తులో ప్లాట్ కేటాయించారని, వాటి మెట్లు ఎక్కలేక అద్దె గృహంలో ఉంటున్నట్టు తెలిపారు. ఈ విష యాన్ని జనసేన నాయకుడు రాంబాబు నా యుడుకు చెప్పడంతో దివ్యాంగుడితో మున్సి పల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ చెప్పినట్లు వారు తెలిపారు.



భీమేశ్వరస్వామిని దర్శించుకుంటున్న న్యాయమూర్తి హరినారాయణ

భీమేశ్వరాలయంలో జిల్లా జడ్జి హరినారాయణ పూజలు

ద్రాక్షారామ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని శుక్రవారం జిల్లా అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సందర్శించారు. భీమేశ్వరస్వామి, మాణి క్యాంబ అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆయన వేదాశీ ర్వచనం పొందారు.

తూర్పు గోదావరి బాస్కెట్‌బాల్ జట్టుకు కెప్టెన్‌గా మోడరన్ విద్యార్థి

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పిఠాపురంలో నేటి నుంచి 11 వరకు జరగనున్న యూత్ బాస్కెట్‌బాల్ బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా బాస్కెట్‌బాల్ బాలురు జట్టుకు కెప్టెన్‌గా మోడరన్ విద్యార్థి కొడమం చిలి హర్షతేజ ఎంపికయ్యాడు. విద్యార్థిని మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ జీవీ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా రాజశ్యామల మహాయాగం

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): శ్యామలా నవరాత్రుల్లో భాగంగా 9వ రో జు శుక్రవారం అమలాపురం శ్రీకామాక్షీ పీ ఠంలో శ్రీరాజశ్యామల మహాయాగం నిర్వ హించారు. లోకకల్యాణార్థం, విశ్వశాంతిని కో రుతూ పీఠాధిపతి కామేశమహర్షి ఆధ్వర్యం లో యాగం నిర్వహించారు. పీఠం ఉత్తరాధి కారి విఖనస రావిప్రేమ్ బృందంతో పాటు గోవిందవఝల నాగభాస్కరశర్మ యాజ్ఞికంలో శ్రీరాజశ్యామల మహాయాగం జరిపించారు. మహాపూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.